నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

1

నల్లగొండ

శుక్రవారం | జనవరి 26, 2024 | www.navatelangana.com

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



నవతెలంగాణ-మిర్యాలగూడ

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం అర్ధరాత్రి మండలంలో చోటుచేసుకుంది. పట్టణంలోని గాంధీ నగర్ కు చెందిన నూకపంగు మహేష్ (22) తన తల్లితో గొడవపడి ఆయన స్వగృహం ఆయన నేరేడుచర్ల మండలం నరసయ్య గూడెం వెళుతుండగా అలగడప వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. తీవ్ర గాయాల పాలైన మహేష్‌ను అటుగా వెళుతున్న రాజేష్ చూసి అంబులెన్స్ కి ఫోన్ చేసి ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం తెలుగువారుజామున మృతి చెందాడు. మృతుడు తల్లి మహబూబా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న రూరల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-నల్గొండటౌన్

ఆర్థిక ఇబ్బందులతో ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం నల్లగొండ పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం ..శివాజీ నగర్ కాలనీకి చెందిన కృష్ణ మోహన్ (41) బంగారం పని చేసేవాడు. గత కొంతకాలం నుండి కుటుంబ ఆర్థిక బాధలతో బాధపడుతూ జీవితం మీద విరక్తి చెంది బుధవారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య ఉమారాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి ఇద్దరు కుమారులు కూతురు ఉన్నారు.

తూనికలు కొలతల శాఖలో...

అనర్హులకు లైసెన్స్ సర్టిఫికెట్ల జారీ

- స్కిల్ వర్క్ లేకుండానే స్టాంపింగ్ చేస్తున్న లైసెన్స్ హోల్డర్లు
- నష్టపోతున్న ప్రజలు


నవతెలంగాణ -నల్గొండకలెక్టరేట్

జిల్లాలోని తూనికలు కొలతల శాఖలోఅనర్హులకు లైసెన్స్‌లు జారీ చేస్తున్నట్టు విమర్శలు వస్తున్నాయి. తూనికలు కొలతల శాఖలో 22 ఏండ్ల నుండి స్కిల్ వర్కర్ల సర్టిఫికెట్ల జారీలో అనేక అక్రమాలు జరిగినట్లు విశ్వాసనీయ సమాచారం. కావాల్సిన అర్హతలు లేకున్నా సర్టిఫికెట్లు జారీచేయడంతో ఎలాంటి అవగాహన లేనివారు.. కాంటాలకు స్టాంపింగ్ చేస్తున్నారు. దీంతో ప్రజలు తీవ్రంగా నష్టపోవడమే కాకుండా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుంది.

గతంలో ఎవరైనా ఒక లైసెన్స్ దారుని వద్ద కనీసం 5 ఏండ్ల పాటు పనిచేసి చదవడం, రాయడం వచ్చిన వ్యక్తులకు డిపార్ట్మెంట్ అధికారులు ప్రాక్టికల్, రాత పరీక్ష పెట్టి అందులో ఉత్తీర్ణత పొందిన వారికే సర్టిఫికెట్లను జారీ చేసేవారు. అయితే 2002లో అరుణ బహుగుణ కంట్రోలర్ గా పనిచేసిన కాలంలో స్కిల్ వర్కర్లకు కనీస విద్యార్హతలు నిర్ణయించి ఎటువంటి ప్రాక్టికల్, రాత పరీక్షలు లేకుండా విద్యార్హతల ఆధారంగా సర్టిఫికెట్లు జారీ చేయడానికి ప్రోస్టింగ్ సంఖ్య14285/L1/2002 ను జారీ చేశారు. ఇక్కడే అక్రమాలకు తెరలేపినట్లు అయింది. విద్యార్హతలకు సంబంధించి ఎటువంటి వాస్తవిక సర్టిఫికెట్లను పరిశీలించకుండానే దరఖాస్తుదారులతో కుమ్మక్కైన అధికారులు విచ్చలవిడిగా సర్టిఫికెట్లు జారీ చేశారని ఆరోపణలు వచ్చాయి. దీంతో వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా 2006వ సంవత్సరంలో అప్పటి కంట్రోలర్ ఆర్ పి. మీనా ప్రాక్టికల్ రాత పరీక్షలు జరపకుండా స్కిల్ వర్కర్ల అప్లికేషన్లను సర్టిఫికెట్ల జారీ కోసం పంపవద్దని మెమో నెంబర్ 11491/L1/2006 ను జారీ చేశారు. అయినప్పటికీ నేటి వరకు ఎక్కడ కూడా అమలుకు నోచుకోలేదు. ఎటువంటి ప్రాక్టికల్, వ్రాత పరీక్షలు లేకుండా కావలసిన విద్యార్హతలు లేకున్నా విద్యార్హతలకు వక్ర భాష్యం చెబుతూ విచ్చలవిడిగా ఇప్పటివరకు సర్టిఫికెట్లను జారీ చేస్తూనే ఉన్నారు. అదేవిధంగా డిపార్మెంట్లో పనిచేస్తున్న ఉద్యోగుల పిల్లలు, బంధువులకు స్కిల్ వర్కర్ల సర్టిఫికెట్లను ఇవ్వద్దని వాళ్లకు రిపేరింగ్ లైసెన్స్ ఇవ్వకూడదని 1981 ఏప్రిల్ 16న సర్క్యులర్ మెమో నెంబర్ 2038/L4/81 విడుదల చేశారు. లైసెన్స్ దారులతో కుమ్మక్కైన కొంతమంది అధికారులు ఆ జీఓను తుంగలో తొక్కి ఆ శాఖలో పనిచేసే వారికి లైసెన్స్ లను కట్టబెడుతున్నారు. జిల్లాలో ఉన్న లైసెన్స్ దారులలో ఒకరు ఇద్దరు మినహా మిగతా వారంతా గతంలో ఈ శాఖలో పనిచేసిన బంధువుల కు సంబంధించిన వారే కావటం గమనార్హం. ఇదే విషయాన్ని ఆ శాఖకు సంబంధించిన వారే చర్చించుకోవడం విశేషం. ఇప్పటికైనా విషయంపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించి అనర్హులను తొలగించాలని కోరుతున్నారు.



S.NO	Location of the weights/measures/weighing/measuring instruments	Details of weights/measures/weighing/measuring instruments such as Capacity/Denomination/class/make/instrument no./model approval no./K factor etc.	Verification Fee payable Rs.	Due Fee Sale/conveyance charges etc. Rs	Total Fee Payable Rs.
1	Non-Automatic weighing Instruments, mechanical (analogue indication)/digital belonging to ordinary and medium accuracy class III & IV	Electronic denomination 30 kg Quantity: 1; Make: SOFTECH; No. of Machines: 1; Verification; Max Value: 30 mg; Min Value: 100 mg; e-value: 5 mg; Model: IND/09/19/441-442; Class: class III; Serial Number: 770034	200	Sale 0, Due Fee 0, CC 100, Addl. Charges 50	350
		Total	200	150	350



S.NO	Location of the weights/measures/weighing/measuring instruments	Details of weights/measures/weighing/measuring instruments such as Capacity/Denomination/class/make/instrument no./model approval no./K factor etc.	Verification Fee payable Rs.	Due Fee Sale/conveyance charges etc. Rs	Total Fee Payable Rs.
1	Non-Automatic weighing Instruments, mechanical (analogue indication)/digital belonging to ordinary and medium accuracy class III & IV	Electronic denomination 30 kg Quantity: 1; Make: SOFTECH; No. of Machines: 1; Verification; Max Value: 30 kg; Min Value: 100 g; e-value: 5 g; Model: IND/09/19/441-444; Class: class III; Serial Number: [illegible]	200	Sale 0, Due Fee 0, CC 100, Addl. Charges 0	300
		Total	200	100	300

గడువుతీరిన కాంటాలను కొత్త కాంటాలుగా మార్చీ...

నల్లగొండ జిల్లాని తూనికలు కొలతల శాఖలో ఎలక్ట్రానిక్ కాంటాలకు సంబంధించి 8 మంది, మాన్యువల్ కాంటాలకు సంబంధించి 3 గురు లైసెన్స్ దారులు ఉన్నారు. ఇందులో ఒకరిద్దరు మినహా మిగతా వారు ఎవరు కూడా అర్హత పరీక్ష రాసిన వారు కానీ, ప్రాక్టికల్ పరీక్షకు హాజరైనవారు కానీ లేరు. దీంతో వారికి కాంటాలను ఎలా తనిఖీ చేయాలి, గడువుకు ఎన్ని నెలలు ముందు స్టాపింగ్ చేయాలి, అసలుమెట్రాలజీ చట్టం ఏం చెబుతుంది అనేది వారికి తెలియదనేది వాస్తవం. అక్రమంగా సర్టిఫికెట్లు పొందిన వారికి రిపేరింగ్ కూడా రాదని ఇతరులను తీసుకువచ్చి రిపేర్ చేయిస్తారని, గడువుకు మూడు నెలల ముందే స్టాంపింగ్ చేస్తున్నారని, నిర్ణయించిన ధర కాకుండా అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని పలువురు ట్రేడ్ యజమానులు మండి పడుతున్నారు. వాస్తవానికి గడువు తీరిన కాంటాలకు నిర్ణయించిన రూ.100 అపరాధ రుసుముతో స్టాపింగ్ చేయాలి. లేదా పై అధికారి అనుమతి తీసుకోనైనా స్టాపింగ్ చేయవచ్చు. కానీ ఇక్కడ మాత్రం ఎలాంటి అపరాధ రుసుము, జరిమానా లేకుండానే, కొత్త కాంటాగా చూపుతూ స్టాంపింగ్ చేస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది.

కొత్త కాంటాలుగా స్టాంపింగ్ చేయడానికి లేదు..
శ్రీనివాస్ - లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్

గడువు అయిపోయిన కాంటాలకు కొత్త కాంటాలుగా స్టాంపింగ్ చేయడానికి లేదు. అది చట్టరీత్యా నేరం. అపరాధ రుసుము తీసుకుని మాత్రమే స్టాంపింగ్ చేయాలి. లేదా పై అధికారి అనుమతి తప్పనిసరి. లైసెన్స్ హోల్డర్లు కాని వారు స్టాంపింగ్ చేస్తే చర్యలు తీసుకుంటాం.

ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పోరేట్ మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న జాయింట్ ప్లాట్ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్, సెంట్రల్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్, ఎస్ కే ఎం,, సారథ్యంలో దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను చేపట్టనున్నట్లు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల సర్వసభ్య సమావేశానికి హాజరై మాట్లాడుతూబీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా దేశవ్యాప్తంగా కార్మికులు ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మోడీ ప్రభుత్వం 10 ఏండ్ల నుంచి రైతాంగ కార్మిక వర్గ ప్రజా సమస్యలను పరిష్కరించకుండా కార్పొరేట్ సంస్థలకు పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. అన్ని రాజకీయ పక్షాలు ఈ సమ్మె లో పాల్గొని ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. బిజెపి మతతత్వ విధానాలతో మతాన్ని రాజకీయాన్ని ఒకటి చేసిందన్నారు. మతం, భక్తి అనేది వ్యక్తిగతమని చెప్పారు. రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ పాలన సాగిస్తుందన్నారు. ఫిబ్రవరి 16న జరుగుతున్న దేశవ్యాప్త కార్మికుల సమ్మెలో గ్రామీణ భారత్ బంద్ లో రైతులు వ్యవసాయ కార్మికులు లక్షలాదిగా పాల్గొనాలని ఆయన కోరారు.రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయం అందజేసి ఆదుకోవాలని ఆయన కోరారు.మండలంలో పూర్తి అయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే అర్హులైన లబ్దిదారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శ్రీరామోజు వెంకటేశ్వర్లు పార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దు లు మండల కమిటీ సభ్యులు చింతపల్లి బయన్న, నన్నేసాహెబ్, వెంకట్రాంరెడ్డి, యాదగిరి రెడ్డి, బ్రహ్మచారి దండు రవి నాగరాజు పాల్గొన్నారు.

గూడూరులో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ మండలం గూడూరులో గురువారం స్పందన ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు సమియుద్దీన్ మాట్లాడుతూ నెల రోజులుగా గూడూరు గ్రామంలో పలువురు విష జ్వరాలకు లోనుకు గురి అయ్యి తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రామ సర్పంచ్ నూక పొంగ విక్టోరియా సూచన మేరకు స్పందించి ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. వివిధ రకాలుగా ఇబ్బందులు పడుతున్న సుమారుగా 200 మంది ఈ ఉచిత వైద్య శిబిరం వచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ వైద్యులు అగస్త్య శ్వర, హాస్పటల్ సిబ్బంది గుడిగుంట్ల మట్టయ్య ఉన్నారు.

చెరువుగట్టులో స్వామివారి మాస కల్యాణం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని చెరువుగట్టులోగల శ్రీపార్వతి జడలరామలింగేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం పౌర్ణమి పురస్కరించుకొని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి మాస కల్యాణంను ఆలయ అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సతీష్ శర్మ సురేష్ శర్మ రాంబాబు శర్మ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

28న జనయేత్రి ఫౌండేషన్ తృతీయ వార్షికోత్సవ సమ్మేళనం



నవతెలంగాణ-నల్గొండటౌన్

జనం కోసమే జనయేత్రి జనంలోనే జనయేత్రి నినాదంతో జనయేత్రి ఫౌండేషన్ తృతీయ వార్షికోత్సవ సమ్మేళనం ఈనెల 28 న మిర్యాలగూడ పట్టణంలోని రామచంద్ర గూడెం ఎస్వి గార్డెన్ లో నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా సినీ సంగీత దర్శకులు, నంది అవార్డు గ్రహీత ఆర్పీ పట్నాయక్, బ్లడ్ డోనర్ డాక్టర్ సంపత్ కుమార్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల జనేయత్రి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు, సామాజిక కార్యకర్తలు, ప్రజా సేవకులు సకాలంలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

బీజేపీ మత రాజకీయాలను తిప్పి కొట్టాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం



నవతెలంగాణ- చండూరు

దేశంలో బిజెపి మత రాజకీయాలను ప్రోత్సహిస్తుందని ఆ విధానాలను తిప్పి కొట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. గురువారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన మునుగోడు నియోజకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పారిశ్రామిక వర్గాల కొమ్ముకాస్తూ రైతాంగ కార్మిక రంగాల ను దెబ్బతీసే విధంగా పనిచేస్తుందని ఆరోపించారు .దేశ సంపదను ఆదాని, అంబానీ లకు ,టాటా ,బిర్లాలకు ధారాదత్వం చేస్తున్నారన్నారు దేశంలో రోజురోజుకు పేదరికం నిరుద్యోగం పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులైన ఎస్ ఎల్ బిసి, డిండి ఎత్తిపోతల బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుల కు అధిక నిధులు కేటాయించి పూర్తి చేయాలని కోరారు. నలపరాజు రామలింగయ్య అధ్యక్షత నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అంజయ్య చారి, బచ్చనగోని గాలయ్య, టి వెంకటేశ్వర్లు, జి రామచంద్రం ,మండల కార్యదర్శులు నడపరాజు సతీష్, చాపల శ్రీను, భిక్షం రెడ్డి, రమేష్, శేఖర్ రెడ్డి,బురద సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రయోగ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు

- డీఐఈఓ దస్రు నాయక్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్గొండ జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని కన్వీనర్, డీఐఈఓ దస్రు నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఫిబ్రవరి 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు మూడు స్పెల్స్ లో ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం రెండు గంటల నుండి ఐదు గంటల వరకు ప్రయోగ పరీక్షలు జరుగుతాయి. జనరల్ విభాగంలో 83 పరీక్ష కేంద్రాలు, ఒకేషనల్ విభాగంలో 21 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహించబడుతాయి. సైన్స్ ప్రయోగాలలో మొత్తం 15,583 మంది, ఒకేషనల్ కోర్సులో ప్రథమ సంవత్సరం 1486 మంది, ద్వితీయ సంవత్సరం 1318 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు డిఐఈఓ దస్రు నాయక్ తెలిపారు. అదేవిధంగా ఫిబ్రవరి 16వ తారీఖు నాడు ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు మొదటిసారిగా ఆంగ్లంలో ప్రయోగ పరీక్షలు జరుగుతాయి. 17వ తారీఖు నాడు గత సంవత్సరం వ్రాయని వారికి ఫెయిల్ అయిన వారికి ఎథిక్స్, హ్యూమన్ వాల్యూస్ పరీక్ష ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు నిర్వహించబడుతుంది. 19వ తారీఖు నాడు ఉదయం 10:00 నుండి 1 గంట వరకు ఎన్విరాన్మెంట్ పరీక్ష ఆయా కళాశాలలోనె నిర్వహించబడుతుంది. ఇంటర్ ప్రయోగ పరీక్షలకు గాను హైపవర్ కమిటీ చైర్మన్ గా జిల్లా కలెక్టర్, మెంబర్లుగా జిల్లా ఎస్పీ చందన దీప్తి, ఆర్జెడి ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, డీఐఈఓ, డీఈసీ మెంబర్లు

ధనరాజ్, మల్లారెడ్డి, శ్రీనివాస్ లు ఉన్నారు. హై పవర్ కమిటీ మెంబర్లుగా భాను నాయక్, ఎండి. ఇస్మాయిల్ ఉన్నారు. ప్రయోగ పరీక్షల పర్యవేక్షణకు ప్రత్యేక ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తారని తెలిపారు.

పాల ఊశయ్యకు శ్రద్ధాంజలి ఘటించిన జిట్ట నగేష్



నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణ మాజీ వార్డ్ మెంబర్ పాల ఊశయ్య (63) అకాల మరణం పట్ల సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ జిట్ట నగేష్ తీవ్ర సంతాపం తెలిపారు.గురువారంనాడు పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో ఊశయ్య మృతదేహంపై పూలమాలలు వేసి ఆయన జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ తాను సర్పంచ్ గా ఉన్న పాలక వర్గం లో ఊశయ్య వార్డు మెంబర్ గా సేవలందించారని అన్నారు. తాపీమేస్త్రీగా కూడా పని చేసి మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు.ఊశయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి, తమ ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.ఊశయ్య కు బార్య, ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పోకల దేవదాసు,బోడ శ్రీను, రైతు సంఘం నాయకులు బోడ ఊశయ్య,కుక్కల చంద్రయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు జిట్ట రమేష్, స్వామి, కిషన్, నర్సింహా, యాదయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పీఠికను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రజాస్వామ్యం మనగడ సాధించాలన్న ఎవరి హక్కులు విధులు వారు నెరవేర్చాలన్న రాజ్యాంగ పీఠిక ప్రతి ఒక్కరు చదివి గుర్తుంచుకోవాలని అప్పుడే ప్రజాస్వామ్యం మన కలుగుతుందని డాక్టర్ రాజు అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మిర్యాలగూడలోని మీనా ఇంజనీరింగ్ కళాశాలలో రాజ్యాంగం పైన విద్యార్థినిలకు ఉపన్యాసక పోటీలు నిర్వహించడం జనిర్వహించారు.. ఈ సందర్భంగా భారత్ బచావో నల్గొండ జిల్లా అధ్యక్షులు ఉదయ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి రాజ్యాంగ పీఠికను క్షుణ్ణంగా అర్థం చేసుకున్నట్లయితే ప్రశ్నించే తత్వం పెరుగుతుందన్నారు. సమూహ రైటర్స్ పురం నాయకులు కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ 75 సంవత్సరాల గణతంత్ర దినోత్సవాన్ని పూర్తి చేసుకున్నప్పటికీ సమాజంలో ఆదాయ సమానతలు పేదరికం అలాగే ఉన్నాయని దీనికి అంతటికి కారణం రాజ్యాంగంలో పొందుపరిచిన అనేక అంశాలు సక్రమంగా అమలు కాకపోవడమే అన్నారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, మీనా కళాశాల ఇన్చార్జి వాణి అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్, ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-చండూరు



ఈనెల 28 న శాలిగౌరారం మండల కేంద్రంలో జరిగే తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కమిటీ విస్తృత సమావేశానికి హాజరుకావాలని కోరుతూ గురువారం మండలంలోని బంగారిగడ్డ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , పుల్లెంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చామలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చండూరు, కేజీబీవీ లో గోడపత్రికను, ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రామలింగయ్య, చండూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎండి ఖైరుద్దీన్, నాంపల్లి సైదులు, ఉపాధ్యక్షురాలు నారిమల్లె ప్రభావతి కోశాధికారి సుధాకర్ రెడ్డి, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు యడ్ల బిక్షం , లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొనినారు.

28న టీఎస్‌యూటీఎఫ్ విస్తృత సమావేశాలు

వాయిస్ ఆఫ్ తెలంగాణ పత్రికా జిల్లా కన్వీనర్ ఎస్ .భాను ప్రకాష్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కమిటీ విస్తృత సమావేశాలు ఈనెల 28న శాలిగౌరారం లోని సీఎంఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్నట్లు వాయిస్ ఆఫ్ తెలంగాణ పత్రికా జిల్లా కన్వీనర్, మండల అధ్యక్షులు ఎస్.భాను ప్రకాష్. పేర్కొన్నారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు వారి మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని, అర్థాంతరంగా ఆగిపోయిన ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని కోరారు. .ఈ,కార్యక్రమంలో ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి కే వెంకన్న కోశాధికారి నర్రా రవీందర్ రెడ్డి ఉపాధ్యక్షులు జి ఆదినారాయణ పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహనా కార్యక్రమం



- కార్యక్రమానికి హాజరైన చిట్యాల ఎస్సై ఇరుగు రవి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణ కేంద్రంలో ఉన్న గ్రీన్ గ్రోవ్ పాఠశాల విద్యార్థులు రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమంలో భాగంగా రోడ్డుపై భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం వాహనదారులకు భద్రతా నియమావళి పై విద్యార్థులు రోడ్డు నియమాలు పాటించకపోతే ఎటువంటి ప్రమాదాలు ఎదురవుతాయో వాటి నుండి ఎలా కాపాడుకోవాలో పలు సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చిట్యాల ఎస్సై ఇరుగు రవి పాల్గొన్నారు ఇందులో భాగంగా విద్యార్థులను ఉద్దేశించి ఎస్సై మాట్లాడుతూ విద్యార్థి దశలోని రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని భవిష్యత్తులో ప్రతి ఒక్కరు రోడ్డు ప్రమాదాలను జరగకుండా రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని ఇటువంటి కార్యక్రమం విద్యార్థులు చేయడం చాలా అభినందించవలసిన విషయమని ప్రతి విద్యార్థి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తమ వంతు అవగాహన సూచనలను తల్లిదండ్రులకు, చుట్టుపక్కల ఉన్న ప్రజలకు తెలియజేసి రోడ్డు ప్రమాదాల నిర్మూలనకు తమ వంతు సాయం అందించాలని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బండి వీణ, అనిల్ కుమార్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, ఏవో పోల గోవర్ధన్ వ్యాయామ ఉపాధ్యాయుడు గంగాపురం రాము, బాలగోని లింగయ్య, రంగినేని అనిత, మహమ్మద్ ఫరీద్, వేలుపెల్లి చంద్రశేఖర్, ఉమారాజు మధు విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్కేనపల్లిలో బేటి బచావో బేటి పడావో

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోని అక్కేనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం బాలికల దినోత్సవం పురస్కరించుకొని "బేటి బచావో ..బేటి పడావో" కార్యక్రమంలో భాగంగా ఆ పాఠశాలలోని బాలికలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకటేశం. మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగడం వల్ల కలిగే నష్టాలు, భ్రూణ హత్యలు జరగడం వల్ల బాలికల నిష్పత్తి తగ్గడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా జాతీయ ఓటర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలోని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు బసిరెడ్డి ప్రభావతి, డి పద్మ ఎం అనిత పాల్గొన్నారు.

మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్‌లో వసతులు కల్పించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్‌లో వసతులు కల్పించాలని తెలంగాణ యువజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకు శ్రీనివాస్ కోరారు గురువారం ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీనివాస్ సమరద్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీల్ చైర్లు సరిపడా లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వీల్ చైర్‌లను హాస్పిటల్ అవసరాలకే ఉపయోగిస్తున్నారే తప్ప, రోగులకు ఉపయోగించడం లేదని ఆరోపించారు. హాస్పటల్లో మంచినీటి సౌకర్యాలు లేక బయట నుండి నీళ్ల కొనుక్కునే పరిస్థితి నెలకొందన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సామాజిక కార్యకర్త చేగొండి మురళి యాదవ్, జ్వాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి దిక్సూచి ఓటు హక్కు

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని పాలెం గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ఓటు హక్కు అవగాహనకు సంబంధించిన ఫ్లై కార్డులు ప్రదర్శిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఓటు హక్కు సద్వినియోగం, ప్రజాస్వామ్యం పట్ల అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-చండూరు

పీఆర్‌టీయూ నూతన క్యాలెండర్‌ను గురువారం స్థానిక జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో ఆర్డీవో దామోదర్ రావు, తహసీల్దార్ రేవంత్‌రెడ్డి, పెద్దలు, సీఐ వెంకటేష్, ఎస్సై సురేష్, నోడల్ ఆఫీసర్ ఏడ్ల బిక్షం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చండూరు మండల శాఖ అధ్యక్షులు. వెంకటేశ్వర్లు, ప్ర. కార్యదర్శి యాదయ్య, అధ్యక్షులు మధు మోహన్, రాష్ట్ర నాయకులు బొడ్డు శీనయ్య, కోట సరిత, కొప్పుల యాదయ్య, సలికంటి సైదులు,లియాకత్ అలీ కే . వెంకటరమణ, శరత్ బాబు, శ్యామ్ కుమార్ పాల్గొన్నారు.

తిరుపతమ్మ మృతికి సంతాపం



నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని గోరింకలపల్లి గ్రామానికి చెందిన చెట్టుపల్లి తిరుపతమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శుక్రవారం | జనవరి 26. 2023 | www.navatelangana.com

సీపీఐ(ఎం) మండల జనరల్‌బాడీ సమావేశం

నవతెలంగాణ-గరిడేపల్లి



మండల పరిధిలోని కొనాయిగూడెం గ్రామంలో సీపీఐ(ఎం) జనరల్ బాడీ సమావేశం అంబటి సైదులు అధ్యక్షతన గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కర్షక, కార్మిక, రైతు వ్యతిరేక కార్యక్రమాలు చేపడుతూ పార్లమెంటులో బలముందని చెప్పేసి ప్రతిపక్షాలు లేకుండా బిల్లును పాస్ చేస్తూ దేశ ప్రజలను పక్కదోబట్టిస్తుందన్నారు . నేడు హుజూర్‌నగర్‌లో జరగబోయే రైతు వ్యవసాయ కూలీల వ్యతిరేక చట్టాలకు నిరసిస్తూ ర్యాలీ ది జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అంబటి బిక్షం నందిపాటి మట్టయ్య పెద్ద బాష పుట్టల లక్ష్మయ్య సకినాల వెంకన్న వెంకటప్పయ్య మల్సూర్ చిన్న భాష వీరయ్య దుర్గయ్య పాల్గొన్నారు .

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి


నవతెలంగాణ-హుజూర్‌నగర్



ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాం కుమార్ అన్నారు, జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని కొత్త బస్టాండ్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు గురువారం ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి శ్యాం కుమార్ మాట్లాడుతూ 1950 జనవరి 25న భారత్ ఎన్నికల సంఘం ఏర్పాటుకు జరిగిందని దానికి గుర్తుగా ప్రతి సంవత్సరం ఓటర్ల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు .ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధ వంటిదని ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా సరైన నాయకున్ని ఎన్నుకున్నప్పుడే అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగార్జున రెడ్డి ఏజిపి గోపాలకృష్ణ సీనియర్ సిటిజన్ ట్రిబ్యునల్ సభ్యుడు వెంకటేశ్వర్లు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు

రేపే అవిశ్వాసం, నెగ్గి తీరుతామంటున్న అసమ్మతి వర్గం

- అంతసీన్ లేదంటున్న జగదీశ్ రెడ్డి వర్గీయులు
- అంతుచిక్కని హ్యాట్రిక్ ఎమ్మెల్యే మనోగతం
- ఎమ్మెల్సీ కోటిరెడ్డికి లభించని ఓటు
- బీజేపీ కౌన్సిలర్లలో తర్జనభర్జనలు
- కలెక్టరేట్ లో విప్ అందజేసిన బీఆర్ఎస్ పార్టీ, జిల్లాలో ఉత్కంఠ



నవతెలంగాణ-సూర్యాపేట

మున్సిపల్ చైర్ పర్సన్, వైస్‌చైర్మెన్‌ల పై రేపు శనివారం అసమ్మతి కౌన్సిలర్లు పెట్టనున్న అవిశ్వాసం ఉత్కంఠకు దారితీస్తుంది. జిల్లా కేంద్రంలో ఎక్కడా చూసిన కూడా అవిశ్వాసం పైనే ముచ్చట్లు, చర్చలు సాగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలలో అవిశ్వాసాలు జోష్ కొనసాగుతున్న విషయం తెల్సిందే. దీంతో బీఆర్ఎస్ పార్టీ ఉక్కిరిబిక్కిరి అవుతుంది. దాదాపుగా రాష్ట్ర వ్యాప్తంగా 35 మున్సిపాలిటీలలో అవిశ్వాసంతో బీఆర్ఎస్ పార్టీ చైర్మెన్, వైస్ చైర్మెన్ స్థానాలను కోల్పోయింది. కాగా 2019 మున్సిపల్ చట్టంలో అవిశ్వాసం నెగ్గిన తర్వాత తిరిగి చైర్మెన్ ఎన్నికపై సరైన క్లారిటీ లేకపోవడంతో చైర్మెన్‌ల ఎన్నిక జరగని పరిస్థితి ఏర్పడింది. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నల్గొండ మున్సిపాలిటీలో కూడా అవిశ్వాసం నెగ్గి 15 రోజులు దాటిన ఇంతవరకు కూడా చైర్మెన్ ఎన్నిక జరగలేదు. మరి ఈ క్రమంలో శనివారం సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ, వైస్ చైర్మెన్ పుట్ట కిషోర్‌ల పై జరిగే అవిశ్వాసం ఉత్కంఠకు దారితీస్తుంది. ప్రధానంగా ఇక్కడ బీఆర్ఎస్‌కు చెందిన దిలిప్‌రెడ్డి తన భార్యను చైర్మెన్ గా చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే తన మద్దతుదారులను తీసుకొని క్యాంపునకు వెళ్లిన విషయం తెల్సిందే. అదేవిధంగా మిగిలిన జగదీశ్ రెడ్డి వర్గీయులు కూడా క్యాంపులోనే వున్నారు. ఇడిగాక కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ కౌన్సిలర్లలలో ఒకరిద్దరు తప్ప మిగతా వారు క్యాంపు కు వెళ్లినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో 27 న జరిగే అవిశ్వాసం తీర్మానం కు దిలిప్ రెడ్డి తన 32 మంది మద్దతుదారులతో తప్పకుండా హాజరుకావాల్సి ఉంటుంది. తప్పనిసరిగా అవిశ్వాసం నెగ్గి తీరుతామని దిలిప్ శిబిరంలో ఉన్న అసమ్మతి కౌన్సిలర్లు చెబుతున్నారు.ఇదిలావుండగా జగదీష్ రెడ్డి వర్గీయులు మాత్రం ఈ సమావేశానికి గైర్హాజరు అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అదేవిధంగా అవిశ్వాసం తీర్మానం నోటీస్ పై సంతకాలు పెట్టిన బీజేపీ కౌన్సిలర్ల స్టాండ్ ఎంటన్నది సస్పెన్స్ గా ఉంది. ఇంకా బీఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్సీ కోటిరెడ్డి కి ఓటు హక్కు కల్పించలేదని సమాచారం. దీని పై ఆయన ఎలాంటిస్టెప్ తీసుకొనున్నారో తేలాల్సి ఉంది. ఇవన్నీ ఒక ఎత్తు అయితే హ్యాట్రిక్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మనోగతం అంతుచిక్కడం లేదు. ఈ ఎపిసోడ్ పై ఆయన మాత్రం మొదటి నుంచి కూడా చాలా కూల్‌గా ఉండడంతో పాటు తన కౌన్సిలర్లతో ఏమి కాదని అవిశ్వాసం పై అంతా సీన్ లేదంటూ వారిలో మనోధైర్యం నింపుతున్నారు. ఇదిగాక బి.ఆర్.యస్ పార్టీ పై గెలిచిన 24 మంది కౌన్సిలర్లకు విప్ జారీ చేశారు. కౌన్సిలర్ల నివాసాల్లో ఉన్న కుటుంబ సభ్యులకు విప్ పత్రాలు అందజేశారు. మరికొన్ని నివాసాల వద్ద వారు లేకపోవడంతో ఇంటికి అతికించి ఫోటో తీసి సంబంధిత కౌన్సిలర్ కు చెందిన వాట్సాప్ కు సెండ్ చేశారు. ఈ మేరకు విప్ జారీ చేసిన పత్రాలను ఆ పార్టీ నాయకులు కలెక్టరేట్ లో అందజేశారు.ఇక ఇప్పటి వరకు అధికార కాంగ్రెస్ పార్టీ ప్రత్యక్షంగా ఈ అవిశ్వాసం ఎపిసోడ్ పై బహిరంగంగా స్పందించక పోయిన అవిశ్వాసం నెగ్గేందుకు తెర వెనుక మాత్రం గట్టి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.ఈ అవిశ్వాసం ఎపిసోడ్ ను ఇరు వర్గాలు కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఎం జరుగుతుందో అనే టెన్షన్ జిల్లాలో ఏర్పడింది.

నేడు ట్రాక్టర్స్ ర్యాలీని జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

కొలిశెట్టి యాదగిరిరావు

నవతెలంగాణ-తిరుమలగిరి



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధా నాలను వ్యతిరేకిస్తూ ఎస్ కే యం పిలుపులో భాగంగా ఈ నెల 26న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే ట్రాక్టర్స్ ర్యాలీని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగి రిరావు పిలుపునిచ్చారు. గురు వారం తిరుమలగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక , రైతు , ప్రజా వ్యతిరేక విధానాల వలన అవలం బిస్తున్న కార్పోరేటు మతోన్మాద విధానాల మూలంగా దేశంలోని కార్మిక వర్గం, రైతాంగం, పేద ప్రజలందరూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా కుదించడం జరిగిందని సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనాలను అమలు చేయకుండా కార్మికులను మోసం చేస్తుందని విమర్శించారు. అదేవిధంగా రైతులకు ఉరితాడు బిగించే విధంగా తీసుకొచ్చిన 3 రైతు వ్యతిరేక నల్ల చట్టాలను దేశంలోని రైతాంగం పోరాటం ద్వారా వెనక్కి తీసుకున్నట్టే తీసుకొని మళ్లీ వాటి అమలకు ప్రయత్నం కొనసాగిస్తుందని ఆరోపించారు.ఈ విలేకర్ల సమావేశంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి, పులుసు సత్యం, తిరుమలగిరి మండల పార్టీ కార్యదర్శి ఉప్పలయ్య, అర్వపల్లి మండల కార్యదర్శి వజ్జ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధం లాంటిది



నవతెలంగాణ- తుంగతుర్తి

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని,ప్రజా ప్రతినిధులను ఎన్నుకునే విషయంలో ఓటు హక్కుకు ఎనలేని ప్రాధాన్యం ఉన్నదని,ఓటరుగా నమోదు కావడం కర్తవ్యంగా భావించాలని తుంగతుర్తి తహసిల్దార్ యాదగిరి రెడ్డి అన్నారు.గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఓటు ఆవశ్యకతను వివరించారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఎన్నికల ప్రక్రియ చాలా కీలకమైందన్నారు.. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య,ఎంపీడీవో భీమ్ సింగ్ నాయక్,డిప్యూటీ తాసిల్దార్ హరిచంద్ర ప్రసాద్,తుంగతుర్తి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొండగడుపుల యాకయ్య,ఏపీఎం నరసయ్య,వెలుగు సిసి గిరి, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల. : ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ప్రజా స్వామ్యం పై విశ్వాసం తో ఓటు హక్కు ను వినియోగించుకోవాలని తహసీల్దార్ అమీన్ సింగ్ అన్నారు.జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలో ఓటర్లతో కలిసి ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మతం,కులం ,జాతి వర్గం, బాషా,లేక ఎటువంటి ఒత్తిళ్లకు లొంగకుండా ప్రతి ఎన్నికల్లో ఓటు హక్కు ను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో సీనియర్ అసిస్టెంట్ రామారావు, అర్ ఐ వహీద్, అధికారులు,ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : ఓటు అనే ఆయుధం ప్రజాస్వామ్యానికి పునాది అని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వేముల బాలరాజు అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని మున్సిపల్ కేంద్రంలోని (అనంతారం) ఆదర్శ పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఓటు పై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఓటర్స్‌డే అనే ఆకారంలో కూర్చొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బాలరాజు మాట్లాడుతూ ప్రజాస్వామిక భారతదేశంలో ప్రతి పౌరుడికి కుల,మత, లింగ, వర్గ,ప్రాంతీయ భేదం లేకుండా ఓటు వినియోగించుకునే హక్కు ఉంటుందన్నారు..ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జానయ్య, స్వామి, సోమ సుందర్, మధు, చారి,సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

పచ్చని పొలాల మధ్యన బొగ్గు బట్టి

- వాతావరణం కలుషితమవుతున్నా పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-మోతే



పచ్చని పొలాల మధ్యన బొగ్గుబట్టి నిర్వహిస్తూ వాతావరణ కలుషితమవుతున్న అధికారులు పట్టించుకోవటం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాఘవపురం సీతానగరం రహదారి మార్గాన నామవరం రెవెన్యూ పరిధిలో కొంతకాలంగా బొగ్గు బట్టి వ్యాపారస్తుడు వ్యాపారం నడుపుతున్న అధికారులు పట్టించుకోవటం లేదని రాఘవపురం గ్రామస్తులు తెలుపుతున్నారు. వేప, తుమ్మ, మామిడి, రాయి చెట్లను నరికి వ్యాపారం నడుపుతున్నా సంబంధిత అధికారులు మామూలు పుచ్చుకొని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు గురువారం నవ తెలంగాణ విలేఖరి ఫోటోలు తీస్తుండగా బొగ్గుబట్టీల నిర్వాకుడు అడ్డుకోవడం విడ్డూరంగా ఉందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పల్లి సైదులు విమర్శించారు. ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా బట్టీలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు బొగ్గుబట్టి వలన రాఘవపురం నామవరం రైతులు రాఘవపురం తో పాటు ఇతర గ్రామాల ప్రజలు మునగాల మండల గ్రామాలకు కోదాడకు వెళుతుండగా ఇబ్బందిగా ఉందని వెంటనే బొగ్గు బట్టి నీ తొలగించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వాలు లక్షలు వెచ్చించి మొక్కలుపంపిణీ చేస్తుండగా వ్యాపారులు స్వార్థం కోసం పచ్చని చెట్ల ను భూస్థాపితం చూస్తున్నారు జనం సంచరించే చోట అనారోగ్యాన్ని కలిగించే విధంగా ఉన్న అధికారులు అనుమతి ఇవ్వడం విడ్డూరంగా ఉందని ప్రయాణికులు రైతులు వాపోతున్నారు సంబంధిత అధికారులు బొగ్గుబట్టిలను గ్రామాలలో నిర్వహించకుండా చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యం కాపాడాలని కోరుతున్నారు. బొగ్గు బట్టి వలన పొరపాటు ఉంటే అతనిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని సెక్షన్ ఆఫీసర్ రాజు నాయక్ తెలిపారు.

తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-చివ్వేంల



హైదరాబాద్ ఎల్‌బి స్టేడియంలో బూత్ స్థాయి శిక్షణ కార్యక్రమానికి మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరన్న నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న సంక్షేమ పథకాలను జనాల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామని తెలిపారు. వారివెంట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అప్పి రెడ్డి, జంపాల అంజయ్య,సైదులు, గోగుల శ్రీను, వెంకన్న,మోహన్ తదితరులు ఉన్నారు.

తిరుమలగిరి : కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో గురువారం జరగనున్న కాంగ్రెస్ బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశానికి మండల పరిధిలోని కాంగ్రెస్ నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు నరేష్ మాట్లాడుతూ రానున్న లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అత్యధిక స్థానాలను కైవసం చేసుకునే విధంగా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పేరాల వీరేష్, హఫీజ్, జిమ్మిలాల్, సుంకరి జనార్ధన్,కందుకూరి లక్ష్మయ్య, బత్తుల శ్రీను, గిలకత్తుల రాము, పత్తేపురం సుధాకర్, తిరుమణి యాదగిరి,దిలీప్,రామోజీ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

నాగారాం : హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో గురువారం జరిగే బూత్ స్థాయి ఏజెంట్ల మీటింగ్ కి నాగారం మండల పరిధిలోని అన్ని గ్రామాల బూత్ స్థాయి ఏజెంట్లు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. సమావేశానికి తరలివెళ్లిన వారిలో, బండగొర్ల నరేష్,మంగదుడ్ల దాశరధ సంగిశెట్టి మదర్ బత్తుల కరుణాకర్ వెంకటరెడ్డి శ్రీను కరుణాకర్ కన్నెబోయిన అంజయ్య సాయికుమార్ మహేందర్ నరేష్ భాను అవిలయ్య రమేష్ నాగార్జున మధు కరుణాకర్ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షునిగా నవీన్

నవతెలంగాణ-చివ్వేంల

మండల కేంద్రంలోని వెంకట్ రెడ్డి పంక్షన్ హాల్ లో బొడ్డు విజయ్ కుమార్ అధ్యక్షత ఎమ్మార్పీఎస్ మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా సిరపంగి నవీన్, అధికార ప్రతినిధి మొలుగురి సునీల్, ప్రధాన కార్యదర్శులుగా ఏర్పుల పృథ్వీ, బొడ్డు రాకేష్, ఉపాధ్యక్షులుగా భాషపంగు బుచ్చిబాబు, చెరుకుపల్లి ప్రవీణ్, బలుగూరి ఆజాద్, కార్యదర్శి కొంగల మహేష్, ఎంఎస్ పి పార్టీ మండల అధ్యక్షులుగా చెరుకుపల్లి కిరణ్, ఎం ఎస్ ఎఫ్ మండల అధ్యక్షునిగా బొల్లికొండ గణేష్ ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఇన్చార్జి తోరుగంటి అంజన్న, జిల్లా కో ఇన్చార్జ్ మొలకలపల్లి రవి, ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చింత వినయ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్ర వీర స్వామి, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు గుద్దేటి ఎల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరపంగి లింగస్వామి,జిల్లా కార్యదర్శి మొలుగురి రాజ్, మాజీ మండల అధ్యక్షులు చెరుకుపల్లి సతీష్, సిరపంగి ప్రసాద్,కొంగల సతీష్, మోహన్, కోడి లక్ష్మణ్, కొండేటి అరవింద్, నందిపాటి నాగరాజు, కొంగల సురేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని సంతకాల సేకరణ

నవతెలంగాణ-తిరుమలగిరి

రవాణా రంగ కార్మికులపై కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాంబాబు కోరారు. గురువారం తిరుమలగిరి మండల కేంద్రంలోని రోడ్డు ట్రాన్స్ ఫోర్ట్ వర్కర్స్ ఆధ్వర్యంలో ఈ చట్టాన్ని రద్దు చేయాలని సంతకాల సేకరణ జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత న్యాయ సంహిత చట్టంలోని సెక్షన్ 106/1/2 ద్వారా రోడ్డు ప్రమాదం జరిగితే ఆ సమయంలో డ్రైవర్ వెళ్లిపోతే హిట్ అండ్ రన్ కింద 7 లక్షల వరకు జరిమానా,10 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ ఈ చట్టాన్ని తెచ్చారని, ఈ చట్టం అమల్లోకి వస్తే డ్రైవర్లు ఎవరు పనిచేయలేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంతకాలను సేకరణ కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు పంపిస్తున్నందున ప్రభుత్వం వెంటనే డ్రైవర్లకు హాని కలిగించే ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య, రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ పి.యాకూబ్ రెడ్డి, నరేష్, అశోక్, సత్యనారాయణ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

చామలకు భువనగిరి పార్లమెంట్ టికెట్ ఇవ్వాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

మన ప్రాంత వాసి టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి కి భువనగిరి పార్లమెంటు టికెట్ ఇవ్వాలని సూర్యాపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చెడే మహేందర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం శాలిగౌరారం మండలానికి చెందిన చామల కిరణ్ కుమార్ రెడ్డి గత 20 ఏళ్ల నుండి యువజన కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ లో పని చేస్తూ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో ఆయన టీపీసీసీ ఉపాధ్యక్షుడు గా నియమితులైన దగ్గర నుండి మీడియా సోషల్ మీడియా ఇన్‌ఛార్జి గా పార్టీ నీ ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రక్రియలో ఆయన చాలా కీలకంగా వ్యవహరించారు. కిరణ్ కుమార్ రెడ్డి పార్టీ కి చేసిన సేవలను గుర్తించి ఈ సారి ఆయనకి భువనగిరి పార్లమెంటు సీటు ఇవ్వాలని కోరారు.

ఉయ్యాలవాడ సర్పంచ్ బుచ్చయ్యకు సన్మానం



నవతెలంగాణ-అర్వపల్లి

మండలం ఉయ్యాలవాడ గ్రామ పంచాయతీ మొదటి పాలకవర్గ సన్మాన సమావేశ ంగురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీపీ రేణుక లక్ష్మీ నరసయ్య యాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ సర్పంచ్ సాగర్ల బుచ్చయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి లింగయ్య, ఉపసర్పంచ్ శనిగారపు సుశీల సత్తయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల నరసయ్య , రైతు కోఆర్డినేటర్ గుండె ఈశ్వర్, గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకల ఏర్పాట్లను పూర్తిచేయాలి : అదనపు కలెక్టర్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ సందర్భంగా ఏర్పాట్లను పూర్తిచేసి అందుబాటులో ఉంచాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఏ. వెంకటరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక పాత ఎస్.పి. ఆఫీస్ పరేడ్ గ్రౌండ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేడుకల నిర్వహణ సందర్భంగా నిరంతర విద్యుత్, మెడికల్ స్టాల్స్, త్రాగునీరు, స్టాల్స్, డైయాస్ ఏర్పాట్లను పరిశీలించారు. ఎక్కడకూడా ప్రోటోకాల్ ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. అదేవిధంగా స్టాల్స్ వద్ద ఆయా శాఖల సిబ్బందిని ఉంచాలని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తప్పకుండా గ్రౌండ్‌కు విచ్చేయాలని సూచించారు. ఈ పర్యటనలో ఇన్‌చార్జ్ ఆర్.డి.ఓ కృష్ణయ్య, తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భారత్ బంద్‌ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

ఫిబ్రవరి 16న చేపట్టనున్న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను కోరారు. గురువారం హుజూర్ నగర్ లో జరిగిన సంతకాల సేకరణలో పాల్గొని మాట్లాడారు. కేంద్రం లోని బిజెపి ప్రభుత్వ కార్పొరేట్, మతోన్మాద విధానాలను ప్రతిఘటించాల్సిన ఆవశ్యకత నెలకొందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటికి వెళ్లి లక్షలాది కుటుంబాలకు వివరించాల ని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శీలం వెంకన్న ,లారీ డ్రైవర్లు ములకలపల్లి సీతయ్య, పిట్టల వెంకన్న ,షేక్ మదార్, తురక రాంబాబు, గడ్డం నరేష్, పూల అంజయ్య, మదార్, రామకృష్ణ, సైదులు ,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలని జెడ్పీటీసీ మందలపు శేషు, కృష్ణకుమారి అన్నారు. గురువారం పట్టణంలోని డేగ బాబు ఫంక్షన్ హాల్ దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన సాయి ఫ్యామిలీ దాబా రెస్టారెంట్ ను వారు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. రెస్టారెంట్ కి వచ్చే వినియోగదారులకు రుచి, సూచి, శుభ్రతతో కూడిన బిర్యాని, ఆహార పదార్థాలను విక్రయించి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, ముత్తవరపు పాండురంగారావు, పారా సీతయ్య,ఎర్నేని వెంకటరత్నం బాబు, వంగవీటి రామారావు, దాబా నిర్వాహకులు గల్లా సూర్యం, గల్లా ఫణిందర్ బాబు, గుంటుపల్లి వెంకటేశ్వరరావు, స్థానిక కౌన్సిలర్లు కందుల చంద్రశేఖర్, కందుల కోటేశ్వరరావు, గంధం యాదగిరి, షాబుద్దీన్ ఉపగండ్ల శ్రీను, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోదాడ పీఏసీఎస్ కార్యాలయంలో అవిశ్వాస తీర్మానం

నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడ ప్రాథమికసహకార సంఘంలో అవిశ్వాస తీర్మానం గురువారం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా 13 డైరెక్టర్లు గాను 12 మంది డైరెక్టర్లు హాజరై అవిశ్వాస తీర్మాన కార్యక్రమంలో పాల్గొని మద్దతు తెలిపారు. డిసీఈవో శ్రీధర్ మాట్లాడుతూ హైకోర్టు వారు ఉత్తర్వులను అనుసరించి ప్రస్తుత అధ్యక్షులు ఆవుల రామారావుపై అవిశ్వాస తీర్మానం పై సమావేశం నిర్వహించి ఫలితము ఈనెల 30వ తేదీ వరకు నిలుపుదల చేయవలసిందిగా కోర్టు వారు సూచించినట్లు తెలిపారు. ఈ అవిశ్వాస తీర్మాన కార్యక్రమంలో పాల్గొన్న వారిలో వైస్ చైర్మన్ బుడిగం నరేష్, డైరెక్టర్లు ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, కమతం వెంకటయ్య, ప్రభాకర్, సీఈవో మందా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గణిత ఒలంపియాడ్‌లో సత్తా చాటిన జయ విద్యార్థులు

నవతెలంగాణ-కోదాడరూరల్

సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 11వ ఇంటర్నేషనల్ మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్ జయ విద్యార్థులు ఐదుగురు విద్యార్థులు ఉత్తమ ప్రతిభని కనపరిచి రెండవ లెవల్‌కు అర్హత సాధించారని కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 5వ తరగతి నుండి ఎ. త్రివేద్ రిషి,6వ తరగతి నుండి డి ప్రతిభ పహార్,7వ తరగతి నుండి టి వర్షిణి,8వ తరగతి నుండి పి.సిద్దార్థ మైత్రేయ్,9వ తరగతి నుండి సి హెచ్ అక్షయ్ లు ప్రతిభ కనబరిచారు.ఈ సందర్భంగా ప్రతిభను కనపరిచిన విద్యార్థిని, విద్యార్థులను , కృషి చేసిన అధ్యాపక బృందాన్ని కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ , డైరెక్టర్లు జె పద్మ, బి జ్యోతి, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు అభినందించారు.

ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-తిరుమలగిరి



జాతీయ బాలల దినోత్సవం ,గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ రాఘవేంద్ర జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నెల్లుట్ల రాజు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో పురుషులతో సమానంగా స్త్రీలకు ఉపాధి అవకాశాలు ఉన్నందున విద్యార్థినిలు ఉన్నత చదువుల్లో పోటీ పడాలని అన్నారు. కరస్పాండెంట్ తీగుళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ బాలికలు తమ జీవితంలో విజేతలు కావాలంటే ఆర్థిక స్వాతంత్రాన్ని సాధించాలని, జీవితంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించి ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సంగేపాక ప్రభాకర్, అధ్యాపకులు లింగయ్య, వీరన్న, వేమన తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నూతనకల్

ఈనెల 27న మండల కేంద్రంలోని శ్రీమాతా జనరల్ హాస్పిటల్‌లో శరత్ కంటి వైద్యశాల హనుమకొండ వారిచే నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని లయన్స్‌క్లబ్ మండల అధ్యక్షుడు డాక్టర్ ఎస్ కె నాగుల్ మీరా గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు డాక్టర్లు అందుబాటులో ఉంటారని అన్నారు. మండల ప్రజలకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకున్న వారికి అవసరమైన వారికి మందులను, అద్దాలను అందజేస్తున్నట్లు తెలిపారు.

సురేష్‌ను పరామర్శించిన దూదిమెట్ల బాలరాజు

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడిలో గాయపడిన బీఆర్ఎస్ నాయకుడు, సోషల్ మీడియాసురేష్ యాదవ్‌ను గొర్రెలు మేకల కార్పొరేషన్ మాజీ చైర్మెన్ దూదిమెట్ల బాలరాజు పరామర్శించారు. జరిగిన సంఘటన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లాఅధ్యక్షులు బద్రబోయిన సైదులు, బిర్ ఎస్ పార్టీ మీడియా అధికార ప్రతినిధిగ్రామ శాఖ అధ్యక్షులు కాసనబోయిన వెంకన్న యాదవ్ , మండల యూత్ ఉపాధ్యక్షులు లోడంగి లింగరాజు యాదవ్ వార్డు సభ్యులు మహర్నిసా మైబెల్లి, కేతావత్ పద్మ శ్రీను, మచ్చ కళమ్మ వెంకన్న, ఏ సఎంసీ చైర్మెన్ మచ్చ శ్రీను, పాల సోసైటీ చైర్మెన్ మచ్చ సైదులు,మాజీ సర్పంచ్ బందెల శంకరయ్య, బీసీ సెల్ అధ్యక్షులు పాస్తాల సోమయ్య యాదవ్ , యాదవ సంఘము గ్రామ శాఖ అధ్యక్షులు జానపటి గోవర్ధన్ యాదవ్ , గుడి వైస్ చైర్మెన్ ఉప్పుల లింగరాజు యాదవ్, యువ నాయకులు బొల్లం వెంకన్న యాదవ్ , కంపసటి నాగరాజు యాదవ్ , మచ్చ మధు, జొన్నకుంట్ల ఉపేందర్, కె రాజు యాదవ్ ,సిరికొండ సత్యం, ఉప్పుల అర్జయ్య యాదవ్ పాల్గొన్నారు.

జాతీయ ఓటర్ల దినోత్సవం

నవతెలంగాణ-పెద్దవూర

14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని మండల కేంద్రంలో తహసీల్దార్ సరోజ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఓటు విలువ, ప్రాధాన్యత అంశాల నినాదాలతో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఓటు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు.. అనంతరం విద్యార్థినులకు ముగ్గుల పోటీ నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అజ్మీర రమేష్,డిప్యూటీ తహసీల్దార్ శ్రీదేవి, ఆర్ఐ దండ శ్రీనివాస్ రెడ్డి,ఎంఎస్ఓ సాలయ్య, రాజశేఖర్, కోట అంజి తదితరులు పాల్గొన్నారు.

మాచర్ల లచ్చయ్య మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని పాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మాచర్ల లచ్చయ్య అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చింత పున్నయ్య, సోమయ్య, కత్తుల రమేష్, ఏర్పుల జానీ, బొంకూరి విష్ణు, తాటిపాముల కృష్ణయ్య, మాచర్ల రాములు, మాచర్ల రవి, వంశీ, లెనిన్, రాజు, రామచంద్రయ్య, సామ రాజు, సంతోష్ ఉన్నారు.

స్వచ్ఛందంగా ఓటును వినియోగించుకోవాలి



నవతెలంగాణ-భువనగిరిరూరల్

ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ఓటును వినియోగించుకోవాలని ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షురాలు గునుగుంట్ల కల్పన శ్రీనివాస్ కోరారు. భువనగిరి మండలం అనాజిపురం గ్రామంలో జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం మాజీ చైర్మన్ ఏదునూరి మల్లేశం, పంచాయతీ సెక్రెటరీ బట్టు స్వాతి, అంగన్వాడి టీచర్ శ్రీరామ్ జానకి, కారోబార్ బొల్లేపల్లి స్వామి, గుజ్జ సత్యనారాయణ, ఎండి ఇస్మాయిల్ పాల్గొన్నారు.

ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో గణతంత్ర వేడుకలు: కలెక్టర్

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భారత 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జనవరి 26న శుక్రవారం ఉదయం భువనగిరి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహించనున్నట్టు జిల్లా కలెక్టరు హనుమంతు కే జెండగే తెలిపారు. శుక్రవారం ఉదయం 9.00 గంటలకు జాతీయ పతాకావిష్కరణ గావించి గౌరవ వందనం స్వీకరిస్తారు. 9.15 గంటలకు జిల్లా కలెక్టర్ ప్రసంగించనున్నారు. 9.25 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు. అనంతరం 10.00 గంటలకు ప్రశంసా పత్రాల ప్రదానం కార్యక్రమాలు నిర్వహించబడుతాయని తెలిపారు. అయితే తొలుత ఉదయం 8:30 గంటలకు జిల్లా కలెక్టరు కార్యాలయములో కలెక్టరు జాతీయ పతాకావిష్కరణ చేయనున్నట్లు తెలిపారు.

ఆధార్ అప్‌డెట్‌కు..ప్రజల తంటాలు

ఆధార్ సెంటర్ల వద్ద పెరిగిన రద్దీ

నవతెలంగాణ-ఆలేరు టౌను

ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాల కోసం, బ్యాంకులలో ఇతర పథకాల అర్హత కోసం, ఆధార్ అప్డేట్ కోసం జిల్లాలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యాదగిరిగుట్టలో ఆధార్ కేంద్రం లేనందున భువనగిరికి వెళ్లాల్సి వస్తుందని, స్థానికంగా ఉన్న ఆధార్ సెంటర్‌ని ఎత్తివేయడం వల్ల మండలంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వెంటనే పాత ఆధార్ సెంటర్‌లని పునరుద్ధరించాలని ప్రజలు, ప్రజా సంఘాల కోరుతున్నాయి. జీఎస్టీ పన్ను మినహాయింపునకు, లబ్ధి పొందేందుకు సైతం ఆధార్ పాన్ కార్డు లింకు చేయడం తప్పనిసరి అయింది. కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే ప్రజల పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. 5సంవత్సరాల లోపు పిల్లలకి వేలిముద్ర వేయకుండా ఆధార్ కార్డ్ జారీ చేశారు. ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తుల సందర్భంగా 5 సంవత్సరాలు దాటిన పిల్లల వేలిముద్ర వేయాల్సి వస్తుంది, ఆధార్ కార్డులో తప్పుగా ఉన్న వివరాలు సరిదిదేందుకు ఆధార్ కార్డులో చిరునామా మార్చాల్సి వస్తుందని వినియోగదారులు చెబుతున్నారు. పేరులో దొర్లిన చిన్న తప్పును సవరించాలని, ఇతర డాక్యుమెంట్లలో ఉన్న విధంగా పుట్టిన తేదీ సరిచేయాలని, సరి చేయాల్సిన సంబంధిత బ్యాంకు పోస్ట్ ఆఫీస్‌ల చుట్టూ ప్రజలు చెప్పులరిగేలా తిరగాల్సి వస్తుంది. జిల్లాలోని కొన్ని మండలాలలో ఆధార్ కేంద్రం లేనందున జనాలు తప్పనిసరిగా భువనగిరికి వెళ్లాల్సి వస్తుంది. వందల మంది వస్తుండడంతో చాలామంది నిరాశతోనే వెనక్కివెళుతున్నారు. రేషన్ కార్డు



దరఖాస్తుకు ఈ నెల 31 చివరి తేదీ అవ్వడంతో రోజూ ఎంతోమంది వస్తూనే ఉన్నారని ఆధార్ నిర్వాహకులు చెబుతున్నారు. కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన అభయ హస్తం పథకాలకు, ముఖ్యంగా రూ.500లకే గ్యాస్, రేషన్‌కార్డు, మహిళల ఉచిత బస్సు ప్రయాణం వంటి వాటికి ఆధార్ కార్డును తప్పని సరిచేయడంతో గత నెలరోజులుగా ఆధార్ కేంద్రాల వద్ద రద్దీ విపరీతంగా పెరిగింది. కాగా, విద్యాసంస్థల్లో ప్రవేశం పొందాలన్నా ఇది కావాల్సిందే.

ఎప్పుడో పదేండ్ల కిందట తీయించుకొన్న ఆధార్ కార్డును ప్రభుత్వ అధికారులకు సమర్పిస్తుంటే ఆన్‌లైన్‌లో చూసి ఆధార్ అప్‌డేట్ కాలేదంటూ పంపించి వేస్తున్నారు. ఆధార్‌కార్డుల్లో కుటుంబ సభ్యుల మార్పులు, చేర్పులు, ఫోన్ నెంబరు లింకేజీ, ఈకేవైసీ చేయించుకోవడం వంటివి ప్రజలకు కష్టతరంగా మారింది. రేషన్‌కార్డులో కూడా కుటుంబసభ్యులు ఈకేవైసీ చేయించుకోవాలని, చేయించుకుంటేనే వారి పేర్లు అందులో ఉంటాయని, లేనివారివి కట్ చేస్తారనే ప్రచారం కూడా జరుగుతోంది. దానికి ఈ నెల చివరి తేదీ గడువుగా ఉందని లేదంటే కార్డు రద్దవుతుందనే ప్రచారం కూడా జరుగుతోంది. చిన్నారులకు ఎప్పుడో చిన్నప్పుడు తీసిన ఆధార్‌లో ఫొటో లు ఆప్‌డేట్ చేయలేదు. ఇప్పుడు కొత్తగా అప్‌డేట్ చేసినవే బస్సుల్లో చెల్లుతున్నాయి, అలాంటి వారూ ఆధార్ అప్డేట్ కోసం వస్తున్నారు, దీంతో లబ్దిదారుల రద్దీ బాగా పెరిగిపోయింది. ఉదయం తొమ్మిదిగంటలకు తెరిచే ఆధార్ కేంద్రం వద్ద, బ్యాంకు ,పోస్ట్ ఆఫీస్ ల వద్ద

ఆరుగంటల నుంచే వందలాది మంది గుమిగూడుతు న్నారు. పట్టణం ఏపీజీవీ బ్యాంకు ముందు ఉదయం ఐదున్నర గంటల నుండి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు వచ్చి చేరి క్యూ లైన్ కడుతూ చెప్పులు క్యూ లైన్ లో పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. ఎముకలు కొరికే చలిలోనూ అర్ధరాత్రి ఆ కేంద్రాల వద్ద బయటే నిద్రిస్తున్నారు. ఇలా రోజంతా ఆధార్‌కేంద్రాల వద్ద పడి గాపులు పడుతున్నా ఆ సేవలందేది కొద్దిమందికి మాత్రమే. దీంతో లబ్దిదారులు ఏమి చేయాలో తోచక అసహనం వ్యక్తం చేస్తున్నారు. నిర్వహకులు కూడా వారికి సర్దిచెప్పేందుకు నానా తంటాలు పడుతున్నారు. గతంలో 1800 ఆధార్ సవరణ కేంద్రాలు ఉంటే కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో అవి 700లకు కుదించుకుపోయాయి. అదీ ప్రభుత్వ కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయి. అయితే ఈ కేంద్రాల నిర్వహణకు కేంద్రం మోకాలడ్డుతోంది. ప్రజల సౌకర్యార్థం పోస్టాఫీసులు, బ్యాంకులు, ప్రభుత్వ బడుల్లో కొన్ని ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేశారని చెబుతున్నా ఎక్కడా అవి పని చేస్తున్న దాఖలాలు లేవు. నెట్‌వర్క్, సర్వర్ సమస్యలంటూ రోజుకు నాలుగైదు కంటే ఎక్కువ దరఖాస్తులు తీసుకోవడం లేదు. కాబట్టి జనాల సమస్య తీర్చడం కోసం వెంటనే ఆధార్ కేంద్రాల సంఖ్యను పెంచాలని, పాత ఆధార్ సెంటర్ల ని తిరిగి ప్రారంభించి, కొత్తవి కూడా ఏర్పాటు చేయాలని, గ్రామాల నుండి ప్రజలు మండల కేంద్రానికి రాకుండా ఏ ఊరికి ఆ ఊరిలోనే ఆధార్ అప్డేట్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. గ్రామానికి చెందిన పోస్ట్ మాన్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బందితో ఈ ప్రక్రియను నిర్వహించాలని , ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే 10సంవత్సరాల తరువాత అవకాశం కల్పిస్తున్న ఈ కొత్తరేషన్ కార్డుల దరఖాస్తు స్వీకరణ చివరి తేదీని పొడిగించాలని ప్రజలు కోరుతున్నారు.అలా చేయడం వల్ల కొత్త ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ ప్రక్రియ ఎలాంటి గందరగోళం లేకుండా సజావుగా నడుస్తుందని, అర్హులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ప్రజాసంఘాలు తహసిల్దార్ కార్యాలయం ముందు సమస్యను పరిష్కరించాలని ధర్నా సైతం నిర్వహిస్తున్నాయి. ఈ సమస్యను పరిష్కరించాలంటూ, ప్రభుత్వం వెంటనే ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి బెజాడి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



రైతుబంధును వెంటనే విడుదల చేయాలి

● సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరి రూరల్

రైతుబంధు డబ్బులు వెంటనే అందరికీ విడుదల చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సుందరయ్య భవన్ భువనగిరిలో సీపీఐ(ఎం) భువనగిరి మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా నర్సింహ హాజరై మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా ఇల్లు ఇళ్ల స్థలాలు కోసం వేలాది మంది పేదలు ఎదురుచూస్తున్నారని, భువనగిరి మండలంలో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం ఎత్తివేసి ప్రతి గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూములను ఇళ్ల స్థలాలు లేని పేదలందరికీ పంచి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు వెంటనే ఇవ్వాలని సూచించారు. బసవపురం ప్రాజెక్టు నుండి వనపర్తి కత్వలోకి నీటిని తీసుకురావాల్సిన ప్రతిపాదనను వెంటనే అమలు చేసి కత్వ నుండి భువనగిరి, బీబీనగర్ చెరువులను నింపాలన్నారు. ప్రజల యొక్క సమస్యలపై ఫిబ్రవరి 5 నుంచి 25 వరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఇంటింటికి సీపీఐ(ఎం) అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ్మా, మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్, కొండమడుగు నాగమణి, మండల కమిటీ సభ్యులు రాసాల వెంకటేష్ ,మోటే ఎల్లయ్య, అబ్దుల్లాపురం వెంకటేష్ , పాండాల మైసయ్య, కొండాపురం యాదగిరి పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధమని, ఓటు విలువ తెలుసుకొని సరైన దిశలో ఓటు వినియోగించుకోవాలని ఆలేరు తహసీల్దారు శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం ఆలేరు ఎన్సిసి విభాగం, తహసీల్దారు కార్యాలయం సంయుక్తంగా నిర్వహించిన జాతీయ ఓటరు దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జాతీయ రహదారిపై ఎన్సీసీ క్యాడేట్లు ఓటు విలువ తెలుపుతూ ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యామసుందరి, నాయబ్ తహసీల్దార్ ప్రణయ్, ఆర్ ఐ లు సత్యనారాయణ రెడ్డి, నాగేశ్వర చారి, కిష్టు, సైదా ఉపాధ్యాయులు శేఖర్, హరినాద్ రెడ్డి, మంద సోమరాజు, సాంబశివ, నవీన్ కుమార్, కాజా అలీ, రవి, వేణు, విజయలక్ష్మి, లక్ష్మమ్మ, కవిత, స్వర్ణలత, మీరా, దుర్గమ్మ తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది న్యాతకాని కార్తీక్, తేజ పాల్గొన్నారు.

జీఓ 55ని తక్షణమే రద్దు చేయాలి: ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-భువనగిరి

హైకోర్టు కోసం అగ్రికల్చర్ యూనివర్శిటీ భూములను కేటాయించే పద్ధతిని వెనక్కి తీసుకోవాలనీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు అన్నారు. గురువారం భువనగిరి జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించినం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు నిర్మాణానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్శిటీ 100 ఎకరాల భూములను కేటాయించడం అన్యాయమన్నారు. యూనివర్శిటీ ముందు గత 16 రోజులుగా ఆందోళనలు చేస్తున్న విద్యార్థుల పోరాటాన్ని ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు. యూనివర్శిటీని సంప్రదించకుండా జీ.వో నెం. 55 తీసుకుని వచ్చారన్నారు. దీని వల్లన యూనివర్శిటీ లో ఉన్న 400 రకాల వృక్ష జాతులు 80 రకాల పక్షుల జాతులు 350 అరుదైన జాతులు అంతరించి జీవవైవిధ్యం నష్టపోయ్యే అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు లావుడియా రాజు, వేముల నాగరాజు, భువనగిరి పట్టణ అధ్యక్షులు ఈర్ల రాహుల్, మండల ఉపాధ్యక్షులు వేముల జ్యోతిబాసు, వెంకటరమణలు పాల్గొన్నారు.

గణతంత్ర ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్



నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సిఎస్ఎన్ఆర్ జూనియర్ కళాశాలలో గణతంత్ర వేడుకలను సందర్భంగా ఏర్పాట్లను రెవెన్యూ అదనపు కలెక్టర్ భాస్కరరావు అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ వెంకటరెడ్డిలు గురువారం పరిశీలించారు. ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. వేడుకలకు వచ్చే విద్యార్థులకు ప్రజలకు నీటి సౌకర్యం కల్పించాలన్నారు.

గణతంత్ర వేడుకల్లో అంబేద్కర్ ఫొటో పెట్టాలి



నవతెలంగాణ-భువనగిరిరూరల్

జిల్లా పరిధిలో ఉన్న ప్రతి ఒక్క ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, విద్యా సంస్థలలో గణత్రంత దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా వద్ద అంబేద్కర్ ఫోటోను ప్రతి ఒక్కరూ పెట్టాలని కోరుతూ ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి సందేల శ్రీనివాస్ మాదిగ, జిల్లా కార్యదర్శి కుశంగాల కుమార్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా నాయకులు కోళ్ల జహంగీర్ మాదిగలు పాల్గొన్నారు.

డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న ఉపాధ్యాయుడు సస్పెండ్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ముదిరెడ్డి నిరంజన్‌రెడ్డిని (ఎస్‌జీటీ) సస్పెండ్‌చేస్తూ చౌటుప్పల్ ఎంఈఓ వి.శ్రీధర్ గురువారం ప్రకటనలో తెలిపారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ముదిరెడ్డి నిరంజన్‌రెడ్డిని డిప్యూటేషన్‌పై దండు మల్కాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు పంపినారు. తన విధులకు సక్రమంగా రాకుండాపై అధికారుల అనుమతి లేకుండా విధులకు గైర్హజరు అయినారని, విద్య బోధనలో విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు విచారణ మేరకు ముదిరెడ్డి నిరంజన్ రెడ్డిని సస్పెండ్ చేస్తున్నామని తెలిపారు. దండుమల్కాపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదరు డిప్యూటేషన్ టీచరు విధుల పట్ల నిర్లక్ష్యం వహించడంలో పై అధికారులకు సమాచారం ఇవ్వడంలో విఫలమైనందుకు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుకు ఛార్జిమెమో జారీ చేశామని మండల విద్యాధికారి శ్రీధర్ తెలిపారు.

నూతన ఓటర్ నమోదుపై అవగాహన



నవతెలంగాణ-రాజపేట

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజపేట బిజెవైఎం మండల అధ్యక్షులు బూరుగు శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నూతన ఓటర్లతో ప్రత్యక్ష ప్రసారంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఏర్పాటు చేశారు. పాల్గొన్న నూతన ఓటర్లకు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు అశోక్ గౌడ్ పాల్గొని ఓటు ఆవశ్యకత తెలియజేసారు. జిల్లా బాధ్యులు రాజ్యం నగేష్, రంగ కరుణాకర్, బుడిగ కరుణాకర్, మండల బాధ్యులు మార్క శివ, పట్టెం శ్రీకాంత్, చింతం వేణు, ఊట్కూరు భాను, భీమ గాని శివ, శివ, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కాయితి బాల్ రెడ్డి, స్థానిక ఎంపిటిసి దాచేపల్లి రాజు, ఉపాధ్యక్షుడు మెండు భగవాన్ రెడ్డి కార్యకర్తలు నూతన ఓటర్లు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పని దినాలు పెంచాలి



నవతెలంగాణ-వలిగొండ

గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు గ్రామాల వారీగా ఎక్కువ పని దినాలు కల్పించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామంలో నిర్దేశించిన ఉపాధి హామీ లక్ష్యాలను నెరవేర్చాలని హరితహారం చెట్ల పెంపకం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించినట్లు ఏపీవో పరుశురాం తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ సాధన ఎంపీడీవో గీతారెడ్డి ఎంపీ ఓ కేదారేశ్వర్ టెక్నికల్ అసిస్టెంట్స్ ఫీల్డ్ అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇంటి నిర్మాణాన్ని ఆపాలంటూ వినతి..

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలో గ్రామకంఠం భూమిలో ఉన్న ప్రభుత్వ రోడ్డును ఆక్రమణ, అక్రమంగా ఇంటి నిర్మాణాన్ని ఆపాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డికి గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బాధితులు వినతిపత్రం బాధితులు పబ్బు రఘువీర్ బాలమ్మ సువర్ణ జయమ్మ గతంలో కూడా గ్రామపంచాయతీ కార్యదర్శికి ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.

టీఎస్‌పీఎస్‌సీ బోర్డు మెంబర్‌గా నర్రి యాదయ్య



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మండలంలోని మల్లారెడ్డి గూడెం గ్రామానికి చెందిన, జేఎన్టీయూ రిజిస్టర్‌గా పనిచేస్తున్న నర్రి యాదయ్య టీఎస్‌పీఎస్‌సీ బోర్డు మెంబెర్‌గా నియామకం అయ్యారు. నర్రి యాదయ్య నియామకం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా పలువురు అభినందనలు తెలుపుతున్నారు.

'ట్రాక్టర్స్ ర్యాలీని జయప్రదం చేయండి'



నవతెలంగాణ-ఆలేరు టౌను

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఎస్‌కేఎం పిలుపు మేరకు జనవరి 26న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగే ట్రాక్టర్స్ ర్యాలీని జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లూరి రాజయ్య, తెలంగాణ రైతు కూలి సంఘం రాష్ట్ర కార్యదర్శి కెమెడి ఉప్పలయ్య, అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి చిరబోయిన రాజయ్య అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడవయ్యాలు పిలుపునిచ్చారు. ఆలేరు పట్టణంలో గురువారం రైల్వే గేట్ దగ్గర జాతీయ రహదారిపై కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. నేడు జిల్లా కేంద్రాల్లో ట్రాక్టర్, మోటార్ సైకిల్, ఆటోల ర్యాలీ, భువనగిరి రైల్వే స్టేషన్ నుండి ఆర్డీఓ ఆఫీస్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్ జనార్ధన్, బర్మ బాబు, సీపీఐ జిల్లా నాయకులు చెక్క వెంకటేష్, న్యూ డెమోక్రసీ నాయకులు బేజాడి కుమార్, ఇక్కిరి కుమార్ అరుణోదయ నాయకులు నమిలే అంజిబాబు, నాయకులు పద్మ సుదర్శన్, సాదుల శ్రీకాంత్, గొట్టిపాముల రాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

భువనగిరి: నేడు భువనగిరిలో జరిగే ట్రాక్టర్ వాహన ర్యాలీలను జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. దేశ వ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపు మేరకు జిల్లాలోని రైతులు, కార్మికులు,వ్యవసాయ రంగం లోపనిచేస్తున్న కూలీలు ట్రాక్టర్, వాహన ర్యాలీ మహాప్రదర్శనలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

పదవ తరగతి విద్యార్థులకు యువటీం ఆధ్వర్యంలో గురువారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ జెండగే హనుమంత్ కొండిబా, జిల్లా విద్యా శాఖ అధికారి కె నారాయణ రెడ్డి, కుంభం కీర్తి రెడ్డి లు హాజరై, మాట్లాడారు. పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు తగిన మెటీరియల్స్ పంపిణీ చేసి, తమ భవిష్యత్తుకు ఎలా మంచి బాటలు వేసుకోవాలి అనే అంశం పైన తగిన సలహాలు ఇచ్చి వారికి ప్రోత్సాహాన్ని ఇచ్చారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలని సూచించారు.

హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దుచేయాలి

● కలెక్టరేట్ ముందు ధర్నాలో ట్రాన్స్‌పోర్ట్ ఫెడరేషన్ కేంద్ర కమిటీ సభ్యులు కల్లూరి మల్లేశం



నవతెలంగాణ-భువనగిరి రూరల్

రవాణా రంగ డ్రైవర్లను కఠినంగా శిక్షించే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) కేంద్ర కమిటీ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ట్రాన్స్ పోర్ట్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కల్లూరి మల్లేశం మాట్లాడుతూ భారత న్యాయ సంహిత చట్టం సెక్షన్ 106(1)(2) బిల్లు విషయంలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలో అభ్యంతరాలు తెలియజేసినా పట్టించుకోకుండా రాజ్యసభలో, లోక్ సభలో మెజారిటీ ఉన్నది అనే మంద బలంతో బిల్లును తీసుకు వచ్చిందని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. రోడ్ ప్రమాదాలు జరిగిన సమయంలో డ్రైవర్లు ప్రాణ భయంతో రక్షణ కోసం స్పాట్‌లో ఉండకుండా వెళ్లిపోతే హిట్ అండ్ రన్ కింద 7 లక్షల వరకు జరిమానా మరియు 10 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ చట్టం తెచ్చారని ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యం డి పాషా, సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండులు మాట్లాడారు. ధర్నా అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. దర్నాలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, ట్రాన్స్ పోర్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు యస్‌డి ఉమర్, దేవయ్య, జిల్లా సహయ కార్యదర్శి గ్యార సురేశ్,జిల్లా కోశాధికారి గొడ్డెటి యాదగిరి,సిఐటియు జిల్లా కమిటి సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు, పోతరాజు జహంగీర్, ట్రాన్స్ పోర్ట్ యూనియన్ జిల్లా కమిటి సభ్యులు కొణతం శ్రీనివాస్ రెడ్డి, మాంద్ర కోటయ్య, స్వామి జిల్లా నాయకులు చాట్ల నగేష్, గుండెబోయిన బలరాం ,సత్తయ్య ,రాజయ్య యాదగిరి, లింగం పాల్గొన్నారు.

అర్హులంతా ఓటు నమోదు చేసుకోవాలి



నవతెలంగాణ-భువనగిరి

అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు కలిగిన వారందరూ ఎన్నికలలో తప్పనిసరిగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే ప్రజలను కోరారు. గురువారం 14వ జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని భువనగిరి ప్రభుత్వ జూనియర్ కాలేజీ నుండి ఎంపిడిఓ కార్యాలయ వరకు నిర్వహించిన ఓటరు అవగాహన ర్యాలీలో ఉద్యోగులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టరు తొలుత జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ అనంతరం ప్రతి ఒక్కరూ తాము ఓటు హక్కు కలిగి వుంటామని, ఓటు హక్కును సద్వినియోగం చేసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. 2024 సంవత్సరం జనవరి ఒకటవ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన యువత తప్పనిసరిగా ఓటు నమోదు కలిగివుండాలన్నారు. వచ్చే ఫిబ్రవరి 8 వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా మొత్తంలో 812 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ఆలేరు, భువవగిరి నియోజక వర్గాలకు సంబంధించి 566 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. ఫామ్ 6 ద్వారా ఓటు నమోదు, ఫామ్ 8 ద్వారా మార్పులు చేసుకోవాలని సూచించారు. వరంగల్, ఖమ్మం. నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎన్నికలకు సంబంధించి పట్టభద్రులంతా ఫామ్ 18 ద్వారా తమ ఓటు నమోదు. చేసుకోవాలని, ఎపిక్ కార్డు ఎక్కడ వుంటే ఆ నియోజక వర్గంలో ఓటు హక్కు పొందాలని సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో అందరూ తమ ఓటు వినియోగించుకోవాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమాలలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఏ.భాస్కరరావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి, జిల్లా అంబాసిడర్, పర్వతారోహకురాలు అన్వితారెడ్డి, జిల్లా అధికారులు, ఉద్యోగులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు పాటించాలి

● జిల్లా రవాణా శాఖ అధికారి జి. రవీందర్



నవతెలంగాణ-భువనగిరి

రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు వాహనదారులు విధిగా జాగ్రత్తలు పాటించాలని జిల్లా రవాణా శాఖ అధికారి జి రవీందర్ సూచించారు. గురువారం రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆటో డ్రైవర్లకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి(డి.టి.ఓ) ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పలు సూచనలు చేశారు. అనంతరం ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ మాట్లాడారు. అనంతరం(డి.టి.ఓ) రవీందర్‌ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గనబోయిన వెంకటేష్, సామల భాస్కర్, నాయకులు జిన్న నరసింహ, గణేష్, సాయి, సురేందర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, శ్రీశైలం, చంద్రయ్య, డానియల్, వెంకటేష్, నరేష్, పాల్గొన్నారు.

రామన్నపేట వాసికి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డు

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన రిటైర్డ్ లెక్చరర్ బాల్తు నాగయ్య కుమారుడు డాక్టర్ పల్వాన్ కుమార్ వికారాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా పనిచేస్తున్నారు. రాష్ట్రస్థాయిలో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన ఫస్ట్ బెస్ట్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా అవార్డు, పురస్కారాన్ని గురువారం హైదరాబాద్ లోని హెూటల్ ప్లాజా బేగంపేట్ లో అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పల్వాన్ కుమార్ రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డు అందుకోవడం పట్ల సర్పంచ్ గోదాసు శిరీషా పృథ్వీరాజ్, ఎంపీటీసీ ఎండి రేహాన్, మిత్ర బృందం ఎండి తఖియెద్దీన్, ఆమంచ యాదగిరి అభినందనలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | జనవరి 26. 2024 | www.navatelangana.com

నియోజకవర్గ, మండల కమిటీలను నియమించాలి

• డాక్టర్ యర్రమాధ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాలలో సమాచార హక్కు వికాస సమితి జిల్లాల కమిటీలలో సభ్యులను,జిల్లాల అధ్యక్షులను నియమించడం జరిగిందని వెంటనే జిల్లాల అధ్యక్షులు ఆధ్వర్యంలో నియోజకవర్గ , మండల కమిటీలను వీలైనంత త్వరగా నియమించాలని సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షులు యారమాద కృష్ణారెడ్డి గురువారం ఒక ప్రకటలో తెలిపారు. నియోజకవర్గ కమిటీలను మండల కమిటీలను నియమించే క్రమంలో జిల్లా అధ్యక్షులు బాధ్యత తీసుకొని కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కమిటీలను ఏర్పాటు చేసే క్రమంలో సమాచార హక్కు వికాస సమితిలో ఇప్పటికే సభ్యులుగా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు మండల, నియోజకవర్గ, జిల్లా కమిటీలో కనీసం ఆరుగురు సభ్యులు వుండాలని తెలిపారు. గరిష్టంగా 30 మంది వరకు కమిటీ లో ఉండవచ్చుని ఆకమిటీ లలో ఉండే వివిధ హోదాల వివరాలు వుండాలని పేర్కొన్నారు.

చెత్తకుప్పలో పడేసిన పసికందు మృతి

నవతెలంగాణ- కొండమల్లేపల్లి

బుధవారం కొండమల్లేపల్లి పట్టణంలోని తొమ్మిదవ వార్డ్ వాసవి బజార్లోని ఓ చెత్తకుప్పలో లభ్యమైనటువంటి మగ పసికంధను గమనించిన గ్రామస్తులు అధికారులు పసికూనను దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ నిలోఫర్ ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తుండగా బుధవారం రాత్రి పసికందు మృతి చెందినట్లు గురువారం అధికారులు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఐసిడిఎస్ అధికారులు చెత్తకుప్పలోని పసికందు వివరాల కోసం గర్భిణీల డేటాను సేకరిస్తున్నట్లు తెలిపారు.

సబ్సిడీ గొర్రెలు ఏమాయె..

• లబోదిబోమంటున్న లబ్దిదారులు
• నల్లగొండ జిల్లాలో 4,132 మంది అర్హులు



నవతెలంగాణ-నల్గొండటౌన్

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి ష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన సబ్సిడీ గొర్రెల పథకం జిల్లాలో పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోక పోగా, డీడీలు తీసిన లబ్దిదారులు లబోదిబోమంటున్నారు. ప్రాథమిక గొర్రెల సహకార సంఘంలో సభ్యులుగా ఉన్న ప్రతి ఒక్కరికీ 75 శాతం సబ్సిడీపై గొర్రెలను రెండేళ్లలోగా పంపిణీ చేస్తామని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించింది. ఐదేండ్లు గడుస్తున్నా లబ్దిదారులకు రెండో విడత గొర్రెల పంపిణీ చేపట్టలేదు. దరా వత్తు కింద నగదును బ్యాంకుల్లో డిపాజిట్ చేసిన వారి పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. గొల్ల, కురుమల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం 2017 జూన్‌లో 75 శాతం సబ్సిడీతో గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించినది. నల్లగొండ జిల్లాలో 844 గ్రామ పంచాయతీల్లో యాదవులు కుటుంబాలను ప్రభుత్వం ఆదేశాల మేరకు పశుసంవర్ధక శాఖ యంత్రాంగం లెక్కించింది. ఇందులో 18ఏండ్లు పైబడిన వారు 66,132 మంది ఉన్నట్లు అధికారులు గుర్తించారు. సర్కార్ సూచన మేరకు వీరికి రెండు విడుతలుగా అందజేయాలని తొలి విడుతగా 32,750 మందిని ఎంపిక చేసినప్పటికీ కొందరు డీడీలు చెల్లించక పోవడంతో 31,159 మందికి అందజేసింది. ఈ పథకం 2017 జూన్ 21న తొలుతగా నల్లగొండ మండలం గుట్ట కింది అన్నారం, అన్నారెడ్డిగూడేల్లో మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రారంభించి ఏడాదిన్నర కాలంలో 27,152 మందికి అందజేసి ఆ తర్వాత డీడీలు చెల్లించిన వారికి అందజేసింది. అయితే ఆ తర్వాత ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఈ పథకానికి సంబంధించి రెండో విడుత నిలిచిపోయింది.

ఆర్థికంగా బలోపేతానికి..

రాష్ట్రంలోని గొల్ల, కుర్మలకు పథకం వర్తింపజేయడం ద్వారా ఆ ర్థికంగా బలోపేతం చేసేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం 2017లో సబ్సిడీ గొర్రెల పంపిణీకి శ్రీకారం చ ం ట్టిం ది.

పథకం ద్వారా ప్రాథమిక గొర్రెల సహకార సంఘంలో సభ్యులుగా ఉన్న వాళ్లందరి నుంచి దరఖాస్తులు ఆహ్వానించింది. దీంతో జిల్లా వ్యాప్తంగా వేలాది మంది దరఖాస్తులు చేసుకున్నారు. పథకంలో భాగంగా ప్రతి యూనిట్‌కు 20 గొర్రెలతో పాటు ఒక పొట్టేలును ఇవ్వాల్సి ఉంది. యూనిట్ వ్యయం రూ. లక్షా 25వేలుగా నిర్ణయించారు. అందులో లబ్దిదారుడి వాటా కింద 25 శాతం చెల్లించాలనే నిబంధన విధించారు. దరఖాస్తు చేసుకున్న వారికి రెండు విడుతల్లో గొర్రెల పంపిణీ కోసం గ్రామాల వారీగా లబ్దిదారులను ఎంపి క చేయాలని నిర్ణయించారు. లబ్దిదారులకు డ్రాలో విజేతలకు మొదటి ఏడాది, మిగిలిన వారికి ఆ తరువాత సంవత్సరం యూనిట్లు పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. మొదటి విడత 2017-18లో పంపిణీ చేశారు. రెండో విడత 2018-19లో పంపిణీ చేయాల్సి ఉంది.

ఐదేండ్లుగా పెండింగ్

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన విధంగా రెండో విడుత గొర్రెల యూనిట్లు పంపిణీ చేయాల్సి ఉండగా, ఐదేళ్లు గడుస్తున్నా లబ్దిదారు లకు పంపిణీ చేసిన దాఖలాలు లేవు. ఇదిలా ఉండగా 2018లో తిరిగి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం యూనిట్లు పంపిణీ చేస్తుందని లబ్దిదారులు ఎదురు చూశారు. కాగా నాలు గేండ్లుగా ఆ ఊసే ఎత్తని అప్పటి ప్రభుత్వం రేపు మాపంటూ కాలం వెళ్లదీసింది. చివరిగా 2023 అసెంబ్లీ దగ్గరపడుతుండడంతో సంవత్సరం క్రితం రెండో విడత గొర్రెల పంపిణీ చేపడతామని మరోమారు ప్రకటించింది. యూనిట్ వ్యయాన్ని రూ. లక్షా 25 వేల నుంచి రూ. లక్షా 75 వేలకు పెంచింది. దీంతో లబ్దిదారులు తమ వాటా కింద రూ. 43,750లు లబ్దిదారులు గత ప్రభుత్వానికి చెల్లించారు.

జిల్లాలో 4,132 మంది అర్హులు..

రెండో విడత గొర్రెల పంపిణీకి జిల్లాలోని దరఖాస్తుదారుల్లో 4,132 మంది గొల్ల, కుర్మలను అర్హులుగా ప్రకటించారు. రెండో విడత గొర్రెల పంపిణీ కోసం ఒక్కో లబ్దిదారుడి నుంచి 25 వాటా కింద రూ. 43,750 డీడీల రూపేణ ప్రభుత్వం వసూలు చేసింది. అందులో కేవలం 534 మంది లబ్దిదారులకు మాత్రమే గొర్రెల పంపిణీ చేశారు. ఐదేండ్లు గడుస్తున్నా మిగతా వారికి యూనిట్లు అందలేదు. రెండో విడత కోసం జిల్లాలోని 4,132 మంది లబ్దిదారులు రూ. 43,750 చొప్పున మొత్తం రూ. 7 కోట్ల మేర డీడీలు తీసి ప్రభుత్వానికి అందజేశారు. నాలుగేండ్లుగా యూనిట్లు అందకపోగా, డీడీల రూపేణా ప్రభుత్వ ఖజానాకు జమ చేసిన సొమ్ము సైతం తిరిగి చెల్లించకపో వడంతో గొల్ల, కుర్మలు ఆందోళనకు గురవుతున్నారు. రెండో విడత యూనిట్ల పంపిణీ కోసం అప్పటి ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. మరోవైపు ప్రభుత్వం మారి కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో అసలు ఆ పథకాన్ని కొనసాగిస్తారో.....లేదోనన్న అనుమానం లబ్దిదారుల్లో నెలకొంది.

ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాలేదు
డాక్టర్ శ్రీనివాసరావు, జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి

మునుగోడు ఉప ఎన్నికల ముందు గొర్రెల యూనిట్ల పంపిణీ చెల్లించిన వారు నిలిచిపోయింది. డీడీలు కార్యాలయాలకు తిరిగిపోతున్నారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు. ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తే పంపిణీ ప్రక్రియ మొదలు పెడతాం.

మనది ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం

• డా. బిఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే ఓటు హక్కు
• కలెక్టర్ హరిచందన దాసరి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

మనది ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. ప్రజలందరూ ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగస్వాములే.18 సంవత్సరంలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్ గా నమోదు చేసుకోవడం తో పాటు ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు.గురువారం పట్టణంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె. శ్రీనివాస్, రిటైర్డ్ ఐ.ఏ.ఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్,జడ్పి.సిఈఓ. ప్రేమ్ కరణ్ రెడ్డి, ఆర్డిఓ రవి, సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ బొమ్మర బోయిన కేశవులు,వివిధ శాఖల జిల్లా అధికారులు, పలు కళాశాలల విద్యార్థులు, ఎన్‌సీసీ,. ఎన్ఎస్ఎస్, స్కౌట్స్ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం క్లాక్ టవర్ సెంటర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. భారత ఎన్నికల సంఘం ప్రతి ఓటరు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రశాంత, స్వేచ్ఛాయుత వాతావరణం లో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించటానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యత గా ఓటు హక్కు వినియోగించుకొని ఎన్నికల్లో ఓటు వేయాలని అన్నారు. పట్టణ ప్రాంతంలో ఓటర్ లు ఓటు వేసేలా ఓటింగ్ శాతం పెంచేందుకు అవగాహన కలిగించాలని అన్నారు.80 ఏండ్లు దాటిన వయో వృద్ధులకు, దివ్యాం గులకు ఇంటి వద్ద నుండి ఓటు వేయుటకు హోం ఓటింగ్ సౌకర్యం ఎన్నికల సంఘం అవకాశం కల్పిస్తున్నట్లు వివరించారు.అదనపుకలెక్టర్(రెవెన్యూ) జె.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు.గతం లో సమాజం లో పురుషులు,మహిళలు పట్ల తారతమ్యాలు, మహిళల పట్ల వివక్ష వుండేదన్నారు.భారత రాజ్యాంగం అందరికీ సమానత్వం కల్పించిందన్నారు. పేర్కొన్నారు.రిటైర్డ్ ఐ.ఏ.ఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ మాట్లాడుతూ ఎన్నికల్లో డబ్బు,ఇతరత్రా ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో నూతనంగా నమోదైన యువ ఓటర్ లకు జిల్లా కలెక్టర్ ఫోటో ఓటర్ గుర్తింపు ఎపిక్ కార్డ్ లు పంపిణీ చేశారు.90 సంవత్సరం లు దాటిన వయో వృద్ధులైన ఓటర్ లను కలెక్టర్ శాలువాతో సన్మానం చేశారు.

పార్లమెంటు నియోజకవర్గ సెక్టర్ అధికారులకు శిక్షణ



నవతెలంగాణ-భువనగిరిరూరల్

వచ్చే పార్లమెంటు ఎన్నికల సందర్భంగా నిర్వహించనున్న విధులపై సెక్టార్ అధికారులు పూర్తి అవగాహన కలిగియుండాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని సెక్టార్ అధికారులు, అసెంబ్లీ నియోజకవర్గ హెడ్ క్వార్టర్ తహసీల్దార్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథి హాజరై, మాట్లాడారు. మనది భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ హెడ్ క్వార్టర్ అని, యాదాద్రి భువనగిరి, నల్లగొండ, సూర్యాపేట, జనగాం, రంగారెడ్డి జిల్లాలకు సంబంధించిన ఆలేరు, భువనగిరి, జనగాం, మునుగోడు, నకిరేకల్, తుంగతుర్తి, ఇబ్రహింపట్నం అసెంబ్లీ నియోజక వర్గాలతో కలిపి 14- భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గానికి సంబంధించి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరు రిటర్నింగ్ అధికారిగా ఉంటారని, గతంలో పనిచేసిన అసెంబ్లీ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారులు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరిస్తారని తెలిపారు. మాస్టర్ ట్రైనర్స్ నర్సిరెడ్డి, హరినాథ్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు శిక్షణ అందించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా భారత ఎన్నికల సంఘం సీఈవో రాజీవ్ కుమార్ సందేశాన్ని స్క్రీన్ ద్వారా ప్రదర్శించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని సీనియర్ సిటిజన్లను సన్మానించారు. ఆలేరు, భువనగిరి నియోజకవర్గాలకు సంబంధించిన 16 మంది ఉత్తమ బూత్ లెవెల్ ఆఫీసర్లను శాలువాలు, ప్రశంసా పత్రాలతో సన్మానించారు. నూతన యువ ఓటర్లకు ఈ సందర్భంగా ఎపిక్ కార్డులు బహూకరించారు. కార్యక్రమంలో అందరి చేత ఎలాంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ భాస్కరరావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, తహసిల్దార్లు, సెక్టర్ అధికారులు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వర చారి పాల్గొన్నారు.

2024 స్టేట్ అవార్డును అందుకున్న కలెక్టర్ ఎస్. వెంకట్రావు



నవ తెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్

ఎన్నికల నిర్వహణలో విశేష కృషి చేసిన అధికారులను రాష్ట్ర ఎన్నికల సంఘం గుర్తించి గౌరవించే అవార్డుకు సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎంపికయ్యారు.జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు 2024 బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీస్ అవార్డుకు ఎంపికయ్యారు.జిల్లా కలెక్టర్ ఇటీవల నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో ఉత్తమ ప్రతిభను కనబరిచినందుకు ప్రత్యేక గుర్తింపు లభించింది. జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఎలక్టోరల్ ప్రాక్టీస్ విభాగం కింద స్టేట్ కేటగిరీ అవార్డుకు కలెక్టర్ ను రాష్ట్ర ఎన్నికల సంఘం ఎంపిక చేసింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి బుదవారం ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని జెన్‌టీయూ ఆడిటోరియంలో ఉదయం 9 గంటలకు రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ చేతుల మీదుగా ఈ అవార్డును స్వీకరించారు.

కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు.

జిల్లాలో ఇటీవల జరిగిన శాసన సభా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినందుకు గాను బెస్ట్ ఎలెక్ట్రోరల్ ప్రాక్టీస్ అవార్డ్ 2024 ను రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్న కలెక్టర్ ఎస్. వెంకట్రావును అదనపు కలెక్టర్లు సి.హెచ్ ప్రియాంక, ఏ. వెంకట రెడ్డి తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తన ఛాంబర్ లో గురువారం పుష్ప గుచ్ఛాలు అందచేసి శాలువాలతో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు.

ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్

• సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్షీనారాయణ



నవతెలంగాణ-దేవరకొండ

కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేటు అనుకూల విధానాలు, మతతత్వ విధానాలను ప్రతిఘటిస్తూ దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16న కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బందును జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో నాగటి నాగరాజు అధ్యక్షతన జరిగిన సీఐటీయూ నియోజక వర్గ విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అవుతున్న రైతులు ,కార్మికుల సమస్యలు ఏమాత్రం పరిష్కారం కాలేదని ఆరోపించారు .భారతదేశ వెలిగిపోతుంది, అచ్చేదిన్ ఆగయా ఆత్మ నిర్భయ భారత్, మేకింగ్ ఇండియా అనే మోసపూరిత నినాదాలు ఇవ్వడం తప్ప జరిగిందేమీ లేదన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, అవినీతి నల్లధనాన్ని తెచ్చి ప్రజలకు 15 లక్షల రూపాయలు అకౌంట్ లో వేస్తామని మాటలు నీటి మూటలు గానే మిగిలాయన్నారు. భారతదేశంలోని సహజ వనరులన్నీ కార్పొరేట్ శక్తుల పరం చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలలో వందశాతం అమ్మకాల పేరుతో కార్పొరేట్లకు కట్టబెడుతున్నదని విమర్శించారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శులు నల్ల వెంకటయ్య, రైతు సంఘం నాయకులు బిజిలి లింగయ్య, ఆశ యూనియన్ నాయకులు కాట్రావత్ శైలు, జి విమల, పుష్పలత, కె.లలిత, స్వప్న, కోటమ్మ,రాధా,హమాలీ సంఘ నాయకులు కె. లక్ష్మయ్య , బోడియ, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు ఏరుకల నాగరాజు, మున్సిపల్ యూనియన్ నాయకులు కె. జంగయ్య ఎన్. శ్రీను, ఎ .వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

రవాణా రంగ కార్మికులను ఆదుకోవాలని వినతి

నవతెలంగాణ -మిర్యాలగూడ

రవాణా రంగా కార్మికులను ఆదుకోవాలని రవాణా రంగ కార్మికుల సంఘాలు (సిఐటీయూ) ఆధ్వర్యంలో గురువారం రవాణా శాఖ అధికారికి వినతి పత్రంఅందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు రాష్ట్ర ప్రభుత్వమే కేరళ తరహా యాపను తీసుకురావాలని, ఫ్రీ బస్సు వల్ల ఉపాధి కోల్పోయిన ఆటో క్యాబ్ డ్రైవర్లకు జీవనభృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. డ్రైవర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవాణా రంగ కార్మికులు ఎన్. జోసఫ్, సిఐటియు జిల్లా నాయకులు తిరుపతి రామ్మూర్తి, సత్యనారాయణ రావు, శేఖర్ రెడ్డి, ఎస్కే బాబా, సైదులు, యూసుఫ్, మధు, సుందర్, నీలకంఠం, అంజయ్య, వీరయ్య పాల్గొన్నారు.



సెస్ బకాయిలను క్లియర్ చేయాలి

• జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

గ్రంథాలయాలకు రావలసిన మున్సిపల్, గ్రామ పంచాయతీల సెస్ బకాయిలను క్లియర్ చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి వీరారెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన తన ఛాంబర్లో జిల్లా గ్రంథాలయ సంస్థ 2024-25 సంవత్సరానికి గాను బడ్జెట్ ఆమోదించారు. ఈ సందర్భంగా ఆయన గ్రంథాలయాల పనితీరును సమీక్షిస్తూ పాఠశాలల విద్యార్థులను వారానికి ఒక రోజు గ్రంథాలయాన్ని సందర్శించేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల నుండి గ్రంథాలయాకు చెల్లించవలసిన సెస్ బకాయిలను త్వరగా చెల్లించాలని, తద్వారా గ్రంథాలయాలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలలో పౌర పఠనాలయాలను నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం సుధీర్, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, జిల్లా పంచాయితీ అధికారి సునంద, జిల్లా పౌర సంబంధాల అధికారి పి వెంకటేశ్వరరావు, వివిధ మున్సిపాలిటీలకు చెందిన కమీషనర్లు పాల్గొన్నారు.



దివీస్ కృషి అభినందనీయం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండలంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దివీస్ కృషి అభినందనీయమని దేవలమ్మ నాగారం సర్పంచ్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి గురువారం అన్నారు. గ్రామంలోని జిల్లా, మండల పరిషత్ పాఠశాలల బాల, బాలికలకు దివీస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత వైద్య శిబిరం వారికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. దండు మల్కాపురం గ్రామంలోని వేబర్ చైల్డ్ హెూమ్ లో నిర్వహించిన వైద్య శిబిరంలో పిల్లలకు కావలసిన న్యూట్రీషన్ కిట్లు, చైల్డ్ హోమ్ డైరెక్టర్ జ్యోతి కోటేశ్వరరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ, రేణుక డాక్టర్ జయంత్ కుమార్ దివిస్ సీఎస్ఆర్ ఇన్‌చార్జ్ వల్లూరి వెంకటరాజు, సాయికృష్ణ పాల్గొన్నారు.

26న ట్రాక్టర్స్ ర్యాలీని జయప్రదం చేయండి

• వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు



నవతెలంగాణ -మోతే

కేంద్రంలోని బజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక,వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఎస్ కే యం పిలుపులో భాగంగా జనవరి 26న కోదాడ నియోజకవర్గ కేంద్రంలో జరిగే ట్రాక్టర్స్ ర్యాలీని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. గురువారంమండల పరిధిలోని రాఘవాపురం ఎక్స్ రోడ్డు గ్రామంలో జరిగిన సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘల మండల కమిటీల ఆధ్వర్యంలో జరిగిన "కార్మిక,కర్షక ఐక్యత"అనే అంశంపై మండల సదస్సులో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక , రైతు , ప్రజా వ్యతిరేక విధానాల వలన అవలంబిస్తున్న కార్పోరేటు మతోన్మాద విధానాల మూలంగా దేశంలోని కార్మిక వర్గం రైతాంగం పేద ప్రజలందరూ అనేక ఇబ్బందులుఎదుర్కొంటున్నార ని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా కుదించడం జరిగిందని సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనాలను అమలు చేయకుండా కార్మికులను మోసం చేస్తుందని విమర్శించారు.ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కిన్నెర పోతయ్య, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల రవిచంద్ర, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఒగ్గు సైదులు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు బొమ్మగాని వెంకటేశ్వర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం మండల అధ్యక్షులు దుశర్ల మల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకురాలు జంపాల స్వరాజ్యం పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

• ఎమ్మెల్యే వేముల వీరేశం



నవతెలంగాణ-చిట్యాలటౌన్


గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని పెరేపెల్లి , బొంగోని చెరువు గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. పేరేపెల్లి లో 10 లక్షల వ్యయం తో చేపడుతున్న సీసీ రోడ్ల పనులకు బొంగోని చెరువులో 15 లక్షల వ్యయంతో నిర్మించనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు 5 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ బిల్డింగ్ పనులకు శంకుస్థాపన చేశారు . మొదటగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలో ఉన్న ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు. ,సంక్షేమ పథకాలు అమలులో రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బొంగోని చెరువు సర్పంచ్ సామిడి మోహన్ రెడ్డి, పలువురు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

రైతుల సంక్షేమం కోసమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వేముల వీరేశం విచ్చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం చైర్మన్ రఘుమా రెడ్డి శాఖపరమైన సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారం చూపుతామన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం, నర్రా మోహన్ రెడ్డి, వెలిమినేడు సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ అనుబంధ రంగాలపై అవగాహన కల్పించాలి

• జెడ్పీ వైస్ చైర్మెన్ బిక్కు నాయక్



నవతెలంగాణ-భువనగిరి రూరల్

రైతులకు వ్యవసాయ అనుబంధ రంగాలపై అధికారులు అవగాహన కల్పించాలని జడ్పీ వైస్ చైర్మెన్ బిక్కు నాయక్ కోరారు. గురువారం జెడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించిన వ్యవసాయ స్థాయి సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సకాలంలో రైతుబంధు డబ్బులు వారి ఖాతాలో జమ ఏవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. 2023-24 యాసంగి సీజన్లో 98, 841 మంది రైతులకు రూపాయలు 30.7 కోట్ల రైతుబంధు డబ్బులను జమ చేసినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో సిహెచ్ కృష్ణారెడ్డి, జడ్పీ డిప్యూటీ సీఈవో శ్రీనివాసరావు, భువనగిరి జెడ్పిటిసి సుబ్బురు బీరు మల్లయ్య, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి సబిత, ఆర్టికల్చర్ అధికారి అన్నపూర్ణ, జిల్లా ఆటవి విశాఖ అధికారి పద్మజారాణి, జిల్లా మత్స్యశాఖ అధికారి రాజారావు, జిల్లా అధికారులు కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.

వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి: సాంఘిక సంక్షేమ స్థాయి సంఘం చైర్‌పర్సన్ తోటకూర అనురాధ

ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు సదుపాయాలను కల్పించాలని సాంఘిక సంక్షేమ స్థాయి సంఘం చైర్‌పర్సన్ తోటకూర అనురాధ అధికారులకు సూచించారు. గురువారం జడ్పీ కార్యాలయంలో స్థాయి సంఘ సమావేశం మధ్యాహ్నం ఏర్పాటు చేయగా, స్థాయి సంఘ సమావేశానికి హాజరై మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి, డిప్యూటీ జెడ్పి సీఈవో శ్రీనివాసరావు, జిల్లా అధికారులు శ్యాంసుందర్, యాదయ్యలు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ప్రజలే గెలిపిస్తారు

• మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్



నవతెలంగాణ-దేవరకొండ

పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌ను గెలిపిస్తారని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం పిఏపల్లి మండలంలోని గట్టునేమిలిపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త చిన్నబోయిన బిక్షమయ్య ఇటీవల మృతి చెందాడు. బిక్షమయ్య కుటుంబానికి బీఆర్ఎస్ ప్రమాద బీమా పథకం కింద మంజూరైన రూ.2లక్షల చెక్కును గురువారం పట్టణంలో తన నివాసంలో మృతుడి భార్య చిన్నబోయిన మంగమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రనికి బీఆర్ఎస్ పార్టీ శ్రీరామ రక్ష అన్నారు. పార్టీ కోసం పని చేసే వారికీ బీఆర్ఎస్ అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ వెల్లుగురి వల్లపు రెడ్డి , తోటకురి పరమేష్, సైదులు, బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, ఆంజనేయులు,శంకర్ నాయక్, రమావత్ నర్సింహ,రమావత్ కిష్టు నాయక్, వాడిత్య బాలు, పగిడిమర్రి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | జనవరి 26. 2024 | www.navatelangana.com



పంచాయతీ కార్యదర్శుల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ -చివ్వేంల

చివ్వేంల మండల పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. మండల పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షులు గా సంతోష్, గౌరవ అధ్యక్షులు చలమయ్య, ఉపాధ్యక్షులు కవిత, జనరల్ సెక్రటరి శ్రీకాంత్, కోశాధికారి గ్రీష్మ, ఆర్గనైసింగ్ సెక్రటరీ మల్లయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ శ్రీకాంత్, పర్వీన్, రమణ లను ఎన్నుకున్నట్లు కార్యదర్శులు తెలిపారు.

మధ్యాహ్న భోజన పథకం నిధులు విడుదల

- జిల్లా విద్యాశాఖ అధికారి కే నారాయణరెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లాలోని మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఒక కోటి 85 లక్షల ఇరవై ఒకవేల 685 రూపాయలు విడుదల చేసినట్లు యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి కే నారాయణరెడ్డి గురువారం తెలిపారు. ఒకటి నుంచి 8 తరగతి వరకు గ్రుడ్డు ఖర్చులకు గాను 36 లక్షల 96 వేల 240 రూపాయలు, ఒకటి నుంచి ఎనిమిది తరగతులకు గాను కుకింగ్ ఖర్చులకు గాను 90 లక్షల 74 వేల 425 రూపాయలు, 9 నుంచి 10 తరగతుల కుకింగ్ ఖర్చులకు గాను 29 లక్షల 69 వేల 20 రూపాయలు, వంట కార్మికుల గౌరవ వేతనానికి 27 లక్షల 82 వేల రూపాయలను విడుదల చేసినట్లు తెలిపారు. ఈ నిధులను ఆయా ఏజెన్సీ ఖాతాలలో జమ చేసినట్లు, సంబంధిత మండల విద్యాశాఖ అధికారులు ప్రధాన ఉపాధ్యాయులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఓటు మన జన్మ హక్కు

- ఓటు ఆవశ్యకత పై అవగాహన కలిగిఉండాలి
- యువత చేతుల్లో దేశ భవిష్యత్
- జిల్లాకు అవార్డు రావడం అభినందనీయం
- జిల్లా జడ్జి జి.రాజగోపాల్



నవతెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్

యువత దేశ భవిష్యత్ అని అర్హులైన యువత ఓటరుగా నమోదు కావాలని జిల్లా జడ్జి జి. రాజగోపాల్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 14 జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మాందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్.పి రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్లు సి.హెచ్. ప్రియాంక, ఏ. వెంకట్ రెడ్డి లతో కలసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1950 జనవరి 25న భారత ఎన్నికల సంఘం ఏర్పడిన రోజుకు గుర్తుగా జాతీయ ఓటరు దినోత్సవం గా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. యువత చేతిలో దేశ భవిష్యత్ ఉందని, అర్హులైన యువత ఓటరు గా నమోదు కావాలని పిలుపునిచ్చారు. ఓటు ఒక వజ్రాయుదమని ఓటు ఆవశ్యకత పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఓటు వేయడం మన ప్రథమ హక్కుగా భావించాలని, ఎన్నికల్లో ఓటు ద్వారా నిజాయతీ, నిబద్దత గల మంచి నాయకుడిని ఎన్నుకోవడం తో ఎంతో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. 2023లో జరిగిన శాసన సభా ఎన్నికల్లో యువత ఓటరుగా నమోదు తో ఓటింగ్ శాతం మరింత పెరిగిందని అన్నారు. జిల్లాలో గత శాసన సభాఎన్నికలు విజయవంతంగా నిర్వహించడంతో జిల్లాకు అవార్డు రావడంతో జిల్లా యంత్రాంగానికి ఈ సందర్భంగా అభినందించారు. జిల్లా ఎస్.పి. రాహుల్ హెగ్డే , అదనపు కలెక్టర్లు సి.హెచ్. ప్రియాంక, ఏ. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గత శాసన సభా ఎన్నికల నేపథ్యంలో యువత ఓటింగ్ శాతం గణనీయంగా పెరిగిందని, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఓటరు చైతన్య కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. తదుపరి జిల్లా జడ్జి యువతకు ఎపిక్ కార్డులు, వృద్దులకు శాలువాలతో సన్మానం అలాగే ముగ్గులు, కబడ్డీ పోటీలలో పాల్గొన్న వారికి ప్రశంశ పాత్రలు అందజేశారు. అంతకు ముందు ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు.యువత ఓటు హక్కును పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఏ. వెంకట రెడ్డి అన్నారు. స్థానిక భవిత కళాశాల నుండి యువత, పుర ప్రముఖులు, అధికారులు, సిబ్బంది పాల్గొని కలెక్టరేట్ వరకు సాగిన ర్యాలీని అదనపు కలెక్టర్ ఏ. వెంకట రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐ పి ఎస్ రాజేష్ మీనా ,ఇంచార్జ్ ఆర్.డి.ఓ కృష్ణయ్య, తహశీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, అధికారులు, సిబ్బంది ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా ప్రారంభమైన జాన్‌పహాడ్ దర్గా ఉర్సు

- కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటుచేసిన పోలీసులు
- ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ సహకరించాలని సూచన



నవతెలంగాణ- పాలకీడు

మండలంలోని జాన్ పహాడ్ దర్గా పవిత్ర ఉర్సు ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరిగే ఉత్సవాల్లో నేడు శుక్రవారం జరిగే ఘట్టం ప్రధానమైంది. తెలంగాణ రాజధాని భాగ్యనగరం నుండి నేటి ఉదయం పవిత్ర గ్రంథం దర్గాకు చేరుసుంది. ముందుగా సందల్ కానుకు గ్రంథం చేరుకోగానే ముజావర్ పవిత్ర పూజలు నిర్వహించిన అనంతరం ఊరేగింపు జరుగుతుంది. ఉర్సులో ఈ ఘట్టం అతి ప్రధానమైనది ఆ గ్రంథాన్ని అందుకోవడానికి భక్తులు పోటీ పడుతుంటారు. సమీప గ్రామాలైన జాన్‌పహాడు, కాల్మెట్ తండా లలో వీధి వీధిన గంధాన్ని ఊరేగించి, పవిత్ర దర్గాలోని సమాధుల పైకి ఎక్కిస్తారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి స్థానిక ఎమ్మెల్యే, భారీ నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించనున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి, ఇతర ప్రాంతాల నుండి భారీగా భక్తుజనులు రానుండడంతో పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. 500 మంది పోలీసులతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. 16 సీసీటీవీ కెమెరాలతో జాతర స్థలాన్ని పోలీసు పహారాలోకి తీసుకున్నట్లు వివరించారు. ట్రైనీ ఐపీఎస్ అధికారి రాజేష్ మీనా అధ్యక్షతన సమావేశమైన పోలీసుల బృందం, సమన్వయంతో ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని నిర్ణయించారు. భక్తులు వాహనాలను అన్ని మార్గాల్లో ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాల్లో నిలుపాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రకాష్, హుజూర్నగర్ సిఐ రామలింగారెడ్డి, పాలకీడు మండల ఎస్సై లింగయ్య పాల్గొని సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



29న పెండింగ్ మెస్ చార్జీలు చెల్లించాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు



నవతెలంగాణ-దేవరకొండ

పెండింగ్‌లో ఉన్న సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు చెల్లించాలని, స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఈనెల 29న కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టనున్నట్లు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు తెలిపారు. గురువారం ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షుడు ఆకారం నరేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీల పెంపు పై జివో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ ,ఎస్టీ ,బీసీ సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు విడుదల చేయాలని కోరారు. గత సంవత్సరం మార్చి నుంచి విద్యా సంవత్సరం 2023బి2024 జనవరి వరకు ఒక్క పైసా కూడా విడుదల చేయకపోవడం వల్ల వసతి గృహాల్లో విద్యార్థులకు సరైన పౌష్టికాహారం అందడం లేదన్నారు.వసతి గృహాల హెచ్ డబ్ల్యు ఓ లు సైతం గత సంవత్సరం నుండి అప్పులు తెచ్చి వసతి గృహాలు నడుపుతున్నారన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి విద్యార్థుల పక్షాన ఆలోచించి తక్షణమే బకాయిలో వున్నా సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు విడుదల చేయాలని, గత ప్రభుత్వం పెంచుతామని చెప్పిన సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ కాస్మెటిక్స్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, రమావత్ లక్ష్మణ్,బుడిగ వేంకటేష్, కుర్ర సైదా నాయక్,కోరె రమేష్,రవీందర్,జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని మంత్రికి వినతి



నవతెలంగాణ-రాజాపేట

రఘునాథపురం గ్రామ అభివృద్ధి కోసం, సమస్యల పరిష్కారం కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్ తెలంగాణ రాష్ట్ర ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య లకు వినతి పత్రం అందజేశారు. గురువారం ఆయన విలేకరులకు వివరాలు చెబుతూ ఆలేరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలో పాల్గొన్న సందర్భంగా వారికి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం, మురికి కాల్వ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని బుడిగ పెంటయ్య గౌడ్ కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన చెప్పారు. నిధుల మంజూరు కి సానుకూలంగా స్పందించడంతో బుడిగ పెంటయ్య గౌడ్ కృతజ్ఞతలు చెప్పారు.

నేడు జరిగే కార్మిక, కర్షక బైకు ర్యాలీని జయప్రదం చేయండి

- నెమ్మాది వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి



నవ తెలంగాణ-సూర్యాపేట

బిజెపి ప్రభుత్వ కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా నేడు జరిగే బైక్ ర్యాలీ లో అన్నీ రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు కోరారు.గురువారం స్థానిక సీఐటీయూ కార్యాలయం లో జరిగిన పట్టణ మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వము కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయకుండా కార్పొరేట్ కంపెనీలకు మేలు చేసే విధానాలు అమలు చేస్తుందని ఆయన ఆరోపించారు.బీజెపి అధికారంలో కి వచ్చిన తర్వాత కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు లాభాలు పోగుబడ్డాయని ఆయన విమర్శించారు. ప్రభుత్వ ప్రయివేటు రంగాల్లో పని చేసే ఉద్యోగుల సంఖ్య రోజూ రోజూ కు కుదించ బడుతున్నారని ఆయన పేర్కొన్నారు.ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు కనీస వేతనం నెలకు 26వేలు ఇవ్వాలని స్వయానా సుప్రీం కోర్టు చెప్పిన కానీ పాలకులు పెడ చెవిన పెట్టడం అన్యాయం అన్నారు.ఈ నెల 26 నుండి ఫిబ్రవరి 16 న పారిశ్రామిక గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశం లో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఒగోటి దశరధ, బండారు మురళి,, శివ, రేణుక, పరుశురాం, ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మాంటిస్సోరి స్కూల్ అక్రమాలపై ఎంఈఓ విచారణ



నవతెలంగాణ-రాజాపేట

రాజపేటలోని మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో జరుగుతున్న అక్రమాలపై వచ్చిన ఫిర్యాదులపై విద్యాశాఖ గురువారం విచారణ చేపట్టింది. ఎం ఈ ఓ జంగిటి కృష్ణ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డి బృందం పాఠశాలను సందర్శించి విచారణ జరిపారు. అధిక ఫీజులు, పుస్తకాలు యూనిఫామ్, టై బెల్టు అధిక ధరలకు పాఠశాలలో విక్రయించడం, పేరెంట్స్ పట్ల కనీస గౌరవ మర్యాద లేకపోవడం, పాఠశాలలో కనీస వసతులు లేకపోవడం, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మూత్రశాలలు లేకపోవడం, విద్యార్థులను వాతలు వచ్చేలా దండించడం, సరిగ్గా వసతులు లేని బస్సులను నడిపించడం, ఫేక్ పేరెంట్స్ కమిటీతో డబ్బులు దండుకోవడం, కొందరి పేరెంట్స్ పై ఆరోపణలు చేస్తూ బెదిరించడం, ఎస్ఎస్సి పరీక్ష ఫీజు ఎక్కువగా వసూలు చేయడం, అబద్ధాలాడుతూ కొందరి పిల్లల్ని మానసికంగా బాధపెట్టే ప్రధానోపాధ్యాయురాలు ఉండడం, రెండు సంవత్సరాలుగా నిబంధనలను ఉల్లంఘిస్తూ కేవలం డబ్బు కోసమే పాఠశాలను నడపడం వివరాలను పేరెంట్స్ లిఖితపూర్వకంగా ఎంఈఓకు ఫిర్యాదు చేశారు. పాఠశాలకు వచ్చిన పదవ తరగతి విద్యార్థులందరి నుండి ఎస్ఎస్సి పరీక్ష ఫీజు 125 రూపాయలకు బదులు 700 రూపాయలు వసూలు చేసినట్లు విద్యార్థులు లిఖితపూర్వకంగా ఎంఈఓ కు అందజేశారు. పూర్తి వివరాలను సేకరించిన ఎంఈఓ జంగిటి కృష్ణ బృందం జిల్లా విద్యాధికారికి నివేదిక సమర్పించనున్నట్లు విద్యాశాఖ ఆదేశాల మేరకు తర్వాత చర్యలు ఉంటాయని ఆయన చెప్పారు.



కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ-నకిరేకల్

కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వంటిపాక వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం స్థానిక నర రాఘవరెడ్డి భవనంలో పెయింటింగ్ వర్కర్స్ సమావేశం మెరుగు రామచంద్రు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కార్మికులు, రైతులు ప్రజల సమస్యలను పరిష్కరించకుండా కార్పొరేట్ రంగానికి దాసోహంగా పనిచేస్తుందన్నారు. కార్మికుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గ్రామీణ బంధు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు మెరుగు రామచంద్రయ్య, గున్నేపల్లి రమేష్, రాంబాబు, కుమార్, అంజి, జానయ్య, వెంకన్న, సుధాకర్ పాల్గొన్నారు.

అధైర్య పడవద్దు అండగా ఉంటా

- పీఏసీఎస్ చైర్మన్ ఆవుల రామారావు కు కేటీఆర్ హామీ
- కేటీఆర్ ను కలిసిన కోదాడ పీఏసీఎస్ చైర్మెన్



నవతెలంగాణ -కోదాడరూరల్

ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని నాయకులు ఎవరు అధైర్య పడవలసిన అవసరం లేదని తాత్కాలికంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందో ప్రస్తుత ప్రభుత్వం ప్రజలను ఎలా మభ్య పెడుతుందో త్వరలోనే తెలుసుకుంటారని ఆ పార్టీ అధినేత కేటీఆర్ కోదాడ పీఏసీఎస్ఎస్ చైర్మన్ ఆవుల రామారావుకు సూచించారు.. గురువారం హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో ఆవుల రామారావు కేటీఆర్ ను కలిసి తనపై పెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని వివరించారు. పార్టీ పరంగా తనకు పూర్తి మద్దతు ఉన్నప్పటికీ బీఆర్ఎస్ పార్టీ డైరెక్టర్లను ప్రలోభ పెట్టి అవిశ్వాస తీర్మానానికి తేరలిపినట్లు వారి దృష్టికి తీసుకువెళ్లారు.జరిగిన సంఘటన పట్ల కేటీఆర్ జగదీశ్ రెడ్డి ని కలిసి వివరించానని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయకులు కార్యకర్తలు ఎవరు అధైర్య పడవలసిన అవసరం లేదన్నారు. సమిష్టిగా ప్రజల సమస్యలపై పోరాడి పార్టీని బలోపేతం చేసుకుందామన్నారు.



బేటి బచావో బేటి పడావో పై అవగాహన

నవతెలంగాణ-కట్టంగూరు

మండలంలోని చెరువు అన్నారం గ్రామంలో అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో బేటి పడావో పై అవగాహనా కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.ఈ సందర్భ ంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శారదారాణి మాట్లాడారు. పిల్లలకి బాలిక వివాహల పైన, బాలల హక్కులపైన అవగాహన కల్పించారు. విద్య వల్ల కలిగే ప్రయోజనాలను, సమాజంలో లింగ వివక్షపై జరుగుతున్న పరిణామాలను వారికి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్ రావు, అంగన్వాడి టీచర్లు ప్రదానోపాధ్యాయుడు రాం మోహన్‌రావు, అంగన్వాడి టీచర్లు సిహెచ్ లలిత అరుణ ఉపాధ్యాయులు ఉన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ బాధ్యత యువ ఓటర్లది

- విశ్రాంత ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్



నవతెలంగాణ- హుజూర్ నగర్

రాజ్యాంగ పరిరక్షణ బాధ్యత ఇవ్వ ఓటర్లదే అనే విశ్రాంత ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్ అన్నారు ప్రజాస్వామ్యంలో వజ్రా యుధం లాంటిది ఓటు హక్కు అన్నారు అది దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత యువతరంపై ఉందన్నారు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ మలిగిరెడ్డి భీమార్జున్ రెడ్డి అధ్యక్షతన ఎన్ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో జరిగిన రాజ్యాంగ పరిరక్షణ ఓటర్ల బాధ్యత అనే కార్యక్రమంలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని మాట్లాడారు. ఓటును మతానికి కులానికి ధనానికి ప్రాంతీయవాదానికి డబ్బుకు మరియు ఏ రకమైనటువంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ భీమార్జున్ రెడ్డి మాట్లాడుతూ నీతివంతమైన నాయకులను ఎన్నుకున్నట్లయితే ప్రజాస్వామ్యం మనుగడకు ఎటువంటి ఇబ్బంది ఉండదన్నారు. అనంతరం ప్రతిజ్ఞ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ బాధ్యులు అధ్యాపకులు పాల్గొన్నారు.



టీఎస్ యూటీఎఫ్ జిల్లా సమావేశాలను విజయవంతం చేయండి

నవతెలంగాణ-నాంపల్లి

ఈనెల 28న శాలిగౌరారంలోని సిఎంఆర్ ఫంక్షన్ హాల్లో జరుగుతున్న టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ విస్తృత సమావేశాలకు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు సిలివేరు నారాయణ కోరారు. గురువారం జడ్.పి.హెచ్.ఎస్ నాంపల్లి లో టీఎస్ యుటిఎఫ్ జిల్లా విస్తృత సమావేశల పోస్టర్ని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కే సంజీవరావు గారు ఆవిష్కరించారు .ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సిలివేరు నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న డి ఏ లను విడుదల చేయాలని పెండింగ్ బిల్స్ అన్నిటిని క్లియర్ చేయాలని, ఉపాధ్యాయుల ప్రమోషన్స్ బదిలీలు చేపట్టాలని ,317 జీవోతో స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులను తిరిగి వారి సొంత జిల్లాలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పున్న కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి జంపాల అనిల్ కుమార్, కార్యదర్శులు ఎండి సాదిక్, గిరి, కే సతీశ్, ఉపాధ్యాయులు అరుణ, చంద్రకళ, జయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల స్లాబ్ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మెన్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఉన్న బాలికల కస్తూరిబా పాఠశాల భవనాన్ని పరిశీలించి స్లాబ్ పనుల మరమ్మతులు గురువారం పరిశీలించారు.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు పాఠశాలలో నెలకొన్న తాగునీటి,డ్రైనేజీ సమస్యలు పాఠశాల స్లాబ్ మరమ్మతుల పనులను అధికారులతో కలిసి పరిశీలించారు.పాఠశాల అంతా కలియ తిరుగుతూ విద్యార్థులతో మాట్లాడి ఇంకేమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని వెన్ రెడ్డి రాజు చెప్పారు. త్వరితగతిన యుద్ధ ప్రతిపాదికన పనులు పూర్తిచేయాలని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఈ బాలచందర్ స్థానిక కౌన్సిలర్ సుల్తాన్ రాజు కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపల్ భవాని తూర్పునూరి రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కమలాద్రిలక్ష్మీ నరసింహ స్వామి కల్యాణం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని షాపల్లి లో గల కమలాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు భాగంగా గురువారం స్వామివారి కల్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో సాగింది. ఈ మహోత్సవానికి శాసనసభ్యులు వేముల వీరేశం హాజరై ప్రత్యేక పూజలు చేశారు..ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...ఆధ్యాత్మిక చింతతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ ఉపేందర్ , కొండయ్య, దాసరి రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉష య్య గౌడ్ మాజీ జెడ్పిటిసి సత్తయ్య, మాజీ సర్పంచ్ సిద్ధగోని స్వామి గౌడ్, పుల్లెంల అచ్చాలు, సట్టు సత్తయ్య నాయకులు బింగి మహేష్ ,గడ్డం పశుపతి అర్చకులు లక్ష్మీ నరసింహ స్వామి తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీచైర్మెన్ బండ నరేందర్ రెడ్డి పూజలు

శ్రీ కమలాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయం బ్రహ్మోత్సవాల్లోజెడ్పీచైర్మెన్ బండా నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి ఎంపీటీసీ కనుకు అంజయ్య పాల్గొన్నారు.

మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షునిగా వాసుదేవ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో గురువారం శ్రీ మార్కండేయ పద్మశాలి సంఘం కొలనుపాక సంఘం అధ్యక్షులుగా నోముల వాసుదేవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో అంకం. మల్లేశం, రాజయ్య, సురేష్, రాజు, మల్లేషం, యాదగిరి, హన్మంత్, పుండరికం, కృష్ణ, సంఘం సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎస్)

ప్రభుత్వం అందిస్తున్న నిధులతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఎంపీపీ మర్ల స్వర్ణలత చంద్రారెడ్డి అన్నారు. గురువారం ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.2024 – 2025 వార్షిక సంవత్సరానికి గాను గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం అందిస్తున్న నిధులతో అభివృద్ధి చేయాలన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక ను మండల సర్వసభ్య సమావేశం ఆమోదించింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాల్యార్ నాయక్, సూపరిండెంట్ దయాకర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ గుయ్యని ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ స్వామి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-రాజాపేట

రాజాపేట గ్రామంలో ఆడెపు సత్యం, చెరుకు భీమరాజు లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. వారి కుటుంబాలకు స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్ 50 కేజీల బియ్యం గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు ఉపేందర్, నరహరి, ఉదయ్, వెంకటేష్, రమేష్, ప్రవీణ్, వెంకటేష, నాని, రమేష్ గౌడ్, రాజు, ఉపేందర్, గణేష్, కృష్ణ, చింటూ, నవీన్, వెంకటేష్, భద్రయ్య, ప్రశాంత్, చిన్న కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సామూహిక ప్రతిజ్ఞ

నవ తెలంగాణ-రాజాపేట

జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గురువారం రాజపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమం ఉద్దేశాన్ని పలువురు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శి రేకులపల్లి భాస్కర్ రెడ్డి, ఉపసర్పంచి బెజగం రాజేశ్వర్ గుప్తా, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

నేడు నిరసన ర్యాలీని జయప్రదం చేయండి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 26 వ తేదీన శుక్రవారం చిట్యాల మండల కేంద్రంలో జరిపే ర్యాలీ, నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలనిసీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు ఒక సంయుక్త ప్రకటన లో విజ్ఞప్తి చేశారు.వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ, రైతు సంఘాల ఆధ్వర్యంలో జరిపే ట్రాక్టర్, సైకిల్ మోటార్ ల ర్యాలీ లో రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని కోరారు.చిట్యాల పట్టణం లో ఉదయం పదకొండు గంటలకు ర్యాలీ ప్రారంభం కానున్నట్లు తెలిపారు.

ఉపాధి హామీలో 200 రోజులు పని దినాలు కల్పించాలి

నవతెలంగాణ-దేవరకొండ

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 200 రోజులు పని దినాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్యసీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పళ్ల నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మొగిలి వెంగలయ్య అధ్యక్షతన జరిగిన ఆ సంఘం నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలుగురి నరసింహ , కిన్నెర భారీమలు, ఎలిమినేటి ఉషన్, జి .పుల్లయ్య, సిహెచ్ శ్రీరాములు, ఎండి హబూబ్ ,రాములు, వెంకటయ్య ,శంకర్ నాయక్ ,లాలయ్య, అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి ఆసరా పింఛన్ల పంపిణీ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా వృద్ధాప్య, వికలాంగుల, వితంతు, చేనేత, గీత కార్మికులకు అందించే ఆసరా పింఛన్లను నేటి నుండి జనవరి 31 వరకు పంపిణీ చేస్తున్నట్లు డిఆర్డిఓ పిడి. కాళిందిని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సూచించిన తేదీల్లోగా పింఛన్ దారులు సంబంధిత తపాల శాఖ ద్వారా పింఛన్లను పొందాలని తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-డిండి

మండల కేంద్రంలో మార్కండేయ స్వామి దేవాలయంలో డిండి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు మునగపాటి శ్రీను, గుర్రం రాములు, పున్న లింగమయ్య, కర్నాటి శ్రీను, గుర్రం సురేష్, పున్న దినేష్, కర్నాటి మార్కండేయ, చిలుకూరి బిక్షపతి, పులిజాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు యువత భవిష్యత్తుకు బంగారు బాట



- మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్

నవతెలంగాణ-భువనగిరి

ఓటు యువత భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుందని మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. గురువారం భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో స్థానిక నవభారత్ డిగ్రీ కళాశాలలో నమో నూతన యువ సమ్మేళనం బీజేవైఎం జోనల్ ఇంచార్జ్ పట్నం కపిల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బూర నర్సయ్య గౌడ్ హాజరై మాట్లాడారు. ఈ ప్రజాసామిక భారతదేశంలో ప్రతి పౌరుడుకి కుల మత అంగ వర్ణ, ప్రాంతీయ బేధం లేకుండా ఓటును వినియోగించుకునే హక్కు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ గారు మాట్లాడుతూ యువతకు ఓటే వజ్రా యుధం ఓటును ఎవరు అమ్ముకో కూడదు ఆ ఓటును దేశ భవిష్యత్తు కోసం ప్రాంత అభివృద్ధి కోసం వినియోగించుకోవాలి దేశభక్తి కలిగి ఉన్న నాయకునికి మీ అమూల్యమైన ఓటు వేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం పట్టణ అధ్యక్షులు. కానుకుంట్ల రమేష్ కార్యక్రమ సహాయ ఇంచార్జి బూర్గు మణికంఠ గౌడ్ నవభారత్ డిగ్రీ కళాశాలలో లెక్చలర్లు సంతోష్ రావు, రామకృష్ణ, కొండల్, ఈశ్వర్, ప్రభాకర్, సాత్విక నేత, సుమిత్ర. మరియు బిజెపి నాయకులు పాదరాజు ఉమా శంకర్ రావు, ఆకుతోట రామకృష్ణ, మంగు నరసింహారావు, కట్టుకోమోజు ఉషా కిరణ్, పడమటి జగన్ మోహన్ రెడ్డి, పాల్గొన్నారు.

విద్యార్థులు ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలి



దేవరకొండ...

నవతెలంగాణ-దేవరకొండ

విద్యార్థులు ఓటు హక్కు పై అవగాహన కలిగి ఉండాలని ఆర్డీఓ శ్రీరాములు అన్నారు. గురువారం రెవెన్యూ దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక డిండి చౌరస్తా నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కు పై అవగాహన కల్పిస్తూ, ప్రతిజ్ఞ చేయించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందన్నారు .మతం ,జాతి ,కులం ,వర్గం ,భాష వంటి ఒత్తిడీలకు ప్రభావితం కాకుండా ఎన్నికలలో నిర్భయంగా ఓటు వేయాలని సూచించారు . ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్విటి, తాసిల్దార్ సంతోష్ కిరణ్, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, ఎంఈఓ మాత్యనాయక్ ,ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమావత్ రవి, ఎస్సై సతీష్ ,డిప్యూటీ తాసిల్దార్ అనిల్, అయాబ్, ముబీన, రాజ్ కుమార్ రెడ్డి ,ఉమా మహేష్, వయస్ కరుణాకర్ ,తాళ్ల సురేష్ ,నవీన్, అన్వర్ ,,ఆంజనేయులు, వంగూరి వెంకటేశ్వర్లు, ఈ వివిధ కళాశాల విద్యార్థిని ,విద్యార్థులు, క్రీడాకారులు ,కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు.ఓటు మన వజ్రాయుధమని, 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని,ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బక్క శ్రీనివాసులు,ఎంపీడీవో జె.వెంకటేశ్వరరావు,డిప్యూటీ తాసిల్దార్ తారకరామన్,సూపరింటెండెంట్ సయ్యద్ యాకూబ్, ఆర్ ఐ బషీర్,మర్రిగూడ టౌన్ సర్పంచ్ నల్ల యాదయ్య,రాజపేట తండా సర్పంచ్ సక్కు బాయి బిచ్చు నాయక్,టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి,ఏపీవో వెంకటేశం,తాసిల్దార్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆర్డిఓ చెన్నయ్య కోరారు జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా గురువారం పట్టణంలోని విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు అనంతరం కొత్తగా ఓటు హక్కు పొందిన విద్యార్థులకు గుర్తింపు కార్డులు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందాలని ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా కీలకమని ఆ ఓటు ద్వారానే పాలకులను ఎన్నుకునే హక్కు ఉందని చెప్పారు. అనంతరం వయోవృద్ధులకు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హరిబాబు ఎంఈఓ బాలాజీ నాయక్ ఎన్నికల నాయబ్ తహసీల్దార్ కల్పన సీనియర్ అసిస్టెంట్ జానీ షరీఫ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్వీఆర్ విద్యార్థుల ఓటరు అవగాహన ర్యాలీ

నకిరేకల్ : జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని ఎస్వీఆర్ పాఠశాల విద్యార్థులు ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఓటు విశిష్టతను వివరిస్తూ ప్రలోభాలకు గురికాకుండా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని నినాదాలు చేస్తూ ప్రదర్శన చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బి కన్నయ్య గౌడ్, పాఠశాల చైర్మన్ అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి, పాఠశాల విజినరీ శ్రీపతి రెడ్డి, పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ సుందరి శివరామకృష్ణ, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : ప్రజలే అత్యున్నత శక్తిమంతులుగా గుర్తించడమే నిజమైన గణతంత్రమని, అట్టి భావనకు పునాది, శక్తి ఓటు అని ఎంజి యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి. అన్నారు. గురువారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞనుచేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రతి ఒక్కరూ తమ ఓటును నిస్వార్థంగా , దార్శినికతతో వినియోగించి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా మద్దిలేటి, ప్రోగ్రాం ఆఫీసర్స్ డా సైదులు, డా నీలకంఠం శేఖర్, డా స్వప్న తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ పద్మ అధికారులు, ప్రజా ప్రతినిధులు, , ఓటర్ల లచే ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు.. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ,యాదగిరి డిప్యూటీ తాసిల్దార్ , అజాం ఖాన్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ , తరుణ్ , సీనియర్ అసిస్టెంట్ విజయ , సర్పంచ్ స్రవంతి ,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

18 సంవత్సరాలు నిండినటువంటి ప్రతి ఒక్కరు క ఓటు హక్కును నమోదు చేసుకొని ఓటును వినియోగించుకోవాలని కొండమల్లేపల్లి తాసిల్దార్ దివ్య రెడ్డి అన్నారు. గురువారం జాతీయ ఓటర్స్ డే సందర్భంగా పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో స్థానిక రహదారిపై ర్యాలీ నిర్వహించి స్థానిక చౌరస్తా సెంటర్ వద్ద విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన స్త్రీ, పురుషులు అందరూ కూడా ఆన్లైన్లో ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాసులు, అంగడివాని సూపర్వైజర్ రాధా, ఉపాధ్యాయులు కొర్ర లోక్యానాయక్, దేవకుమార్, శ్రీపతిరావు నల్ల నరసింహ, లింగారెడ్డి, అశోక్ రెడ్డి, విజయ, నరసింహారావు, బిఎల్వోలు ప్రవీణ్, లక్ష్మణ్, మేరీ, మాణిక్యమ్మ, శోభ, జ్యోతి తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

రామన్నపేట:18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య సూచించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని బీజేవైఎం మండల అధ్యక్షులు అక్కెనపల్లి సైదులు ఆధ్వర్యంలో రామన్నపేట మండల కేంద్రంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ కొత్త ఓటర్లు, యువ ఓటర్ల ను ఉద్దేశించి లైవ్ లో సందేశాన్ని వినిపించారు. ఈ సందర్భంగా మొగులయ్య మాట్లాడుతూ నూతన ఓటర్స్ తో మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, దేశానికి యువత వెన్నుముక అని, దేశ అభివృద్ధిలో యువత పాత్ర కీలకం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఓబిసి మోర్చ ఉపాధ్యక్షులు పలుపు దుర్గయ్య, ఓబి మోర్చ మండల అధ్యక్షులు భోనగిరి వేంకటేష్, యువ నాయకులు జంగిలి కోటి, రావుల నవీన్, వెంకన్న, వేంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

టీఎస్ యుటిఎఫ్ కొండమల్లేపల్లి మండల నూతన కమిటీని గురువారం పట్టణంలో నిర్వహించినటువంటి మండల మహాసభ లో జిల్లా అధ్యక్షులు శ్రీ ఎడ్ల సైదులు ఆధ్వర్యంలో మండల అధ్యక్షులుగా గణిమల్ల శ్రీరాములు, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ సంజీవ్ కుమార్ ను ఉపాధ్యక్షులుగా మాదాసు విజయ ప్రిస్కిల్లా, గాదే జార్జి రెడ్డిలను, కోశాధికారిగా బొడ్డుపల్లి వెంకట్ తో పాటు మరి కొంత మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం సంఘం అభివృద్ధి కోసం తన వంతు సహాయంగా కృషి చేస్తానని తన ఎన్నికకు సహకరించినటువంటి జిల్లా అధ్యక్షులకు కమిటీ సభ్యులకు ఉపాధ్యాయులకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.